RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 298 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

ఆదివారం 12, మార్చి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## 16 నుంచి భట్టి పాదయాత్ర



**హైదరాబాద్,మార్చి11 (ప్రజామంటలు):** హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ నేత, సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ రిలీజ్ అయింది. మార్చిల 16 నుంచి భట్టి పాదయాత్ర మొదలు కానుంది.

జూన్ 15 వరకు పాదయాత్ర కొనసాగుతుంది. నిర్మల్ జిల్లా బజార్ హత్నూర మండలం పిర్పి నుంచి ప్రారంభమై.. ఖమ్మం జిల్లాలో ముగియనుంది. మొత్తం 91 రోజులు, 39 నియోజకవర్గాలు, 1,365 కిలోమీటర్లు భట్టి విక్రమార్క పాదయాత్ర చేయనున్నారు.

# కవిత అరెస్ట్ లేనట్టే..!

### ముగిసిన ఎమ్మెల్సీ కవిత ఈడీ విచారణ

- తిరిగి 16న మరోమారు విచారణకు రావాలని ఆదేశాలు
- దాదాపు ఎనిమిదిన్నర గంటలపాటు విచారణ
- పిళ్లై తదితరుల సమాచారం మేరకు ప్రశ్నల పరంపర
- లిక్కర్ స్కామ్‌తో సంబంధం లేదని స్పష్టం చేసిన కవిత?
- విచారణ అనంతరం నేరుగా కెసిఆర్ నివాసానికి పయనం
- కవితకు మద్దతుగా ఢిల్లీలోనే మకాం వేసిన మంత్రులు, బిఆర్ఎస్ నేతలు



**న్యూఢిల్లీ,మార్చి11 (ప్రజామంటలు):** దేశ వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈడీ విచారణ ముగిసింది. ఈ నెల 16న మళ్లీ విచారణకు రావాలని కవితకు నోటీసులిచ్చినట్లు సమాచారం. సాయంత్రం 5.30 గంటలకే విచారణ ముగియాల్సి ఉండగా.. అనూహ్యంగా ఆ సమయాన్ని పెంచారు. రూల్ ప్రకారం మహిళలను సాయంత్రం 6 వరకు మాత్రమే విచారించాల్సి ఉన్నా, సమయం దాటినా కవితను ఈడీ బయటకు పంపలేదు. ఈడీ వైఖరితో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలో పడ్డాయి. అయితే.. కవిత బయటికి రాగానే.. బీఆర్ఎస్ శ్రేణులు హ్యాపీగా ఫీలయ్యి ఈలలు, కేకలు, నినాదాలతో హోరెత్తించాయి. ఎమ్మెల్సీ కవిత ఈడీ విచారణ ముగియడంతో ఆనందం వ్యక్తం చేశారు. దాదాపు 8:30 గంటల పాటు కవితను ఈడీ అధికారులు విచారించారు. విచారణ ముగిసిన అనంతరం తుగ్లక్ రోడ్డులోని మిగతా... 2లో

## ధీమాగా ఎమ్మెల్సీ కవిత

- ఇడి విచారణకు హాజరైన ఎమ్మెల్సీ కవిత
- పిడికిలి బిగించి అభివాదం చేసిన కవిత
- విచారణ కొనసాగిస్తున్న ఈడీ అధికారులు

**న్యూఢిల్లీ,మార్చి11(ప్రజామంటలు):** ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించిన వ్యవహారంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. అందరికీ అభివాదం చేస్తూ కవిత ఈడీ కార్యాలయం లోపలికి వెళ్లారు. పిడికిలి బిగించి మనదే విజయం అనే సంకేతం ఇస్తూ కవిత కార్యాలయం లోకి వెళ్లారు. కాగా, కవితకు మద్దతు తెలిపేందుకు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నేతలు తుగ్లక్‌రోడ్డులోని నివాసం వద్దకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశారు. అంతకుముందు మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుతో కవిత భేటీ అయ్యారు. గతరాత్రినుంచే వీరు అనేక అంశాలపైనా చర్చించారు. ప్రశ్నలకు ఏం సమాధానం చెప్పాలో కసరత్తు చేశారని మిగతా... 2లో





## ఈడీ విచారణతో ఢిల్లీలో హైటెన్షన్

- పలు ప్రాంతాల్లో పోలీసుల బందోబస్తు

**న్యూఢిల్లీ,మార్చి11 (ప్రజామంటలు):** ఢిల్లీలో హైటెన్షన్ నెలకొంది. లిక్కర్ స్కామ్ కేసులో ముఖ్యమంత్రి కూతురు, ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు విచారించనున్న నేపథ్యంలో ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ ఎంపీలు, మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర నాయకులతో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఢిల్లీలోనే తిష్టవేశారు. ఒకవేళ ఈడీ అధికారులు మిగతా... 2లో



## కోమటిరెడ్డిపై చర్య తీసుకోవాల్సిందే

- మాణిక్‌రావ్ ఠాక్రేకు చెరుకు ఫిర్యాదు

**హైదరాబాద్,మార్చి11(ప్రజామంటలు):** ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిపై కాంగ్రెస్ ఇంచార్జీ మాణిక్‌రావ్ థాక్రే కు కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్ ఫిర్యాదు చేశారు. తనని చంపుతానంటూ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరారు. వెంకట్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. అనంతరం చెరుకు మిగతా... 2లో



## జమ్మూలో ఆస్తిపన్ను వివాదం

- జమ్మూ బంద్ పాటించిన ప్రజలు
- లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తీరుపై ఆగ్రహం

**జమ్ము,మార్చి11(ప్రజామంటలు):** కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్ముకశ్మీర్‌లో ఇటీవల భూ ఆక్రమణల డ్రైవ్ చేపట్టిన పాలక యంత్రాంగం తాజాగా ప్రజలపై పన్నుల భారం మోపేందుకు సిద్ధమైంది. నివాస, వాణిజ్య ఆస్తులపై ఏప్రిల్ నుంచి ఆస్తి పన్ను విధించనున్నట్లు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా నేతృత్వంలోని పరిపాలనా యంత్రాంగం ఇటీవల నోటీసు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జమ్ముకశ్మీర్ ప్రజలు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. శనివారం జమ్ములో పూర్తి స్థాయి బంద్ పాటించారు. జమ్మూ చాంబర్ మిగతా... 2లో



## మహారాష్ట్రలో పార్టీ విస్తరణకు బిఆర్ఎస్ యత్నాలు

- కో ఆర్డినేటర్ల నియామకంతో విస్తరణకు ప్రణాళిక
- దయాళ్ దనోరా గ్రామంలో పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్

**ఆదిలాబాద్,మార్చి11 (ప్రజామంటలు):** మహారాష్ట్రలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారని, ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు సన్నద్ధం కావాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే మహారాష్ట్రలో కో ఆర్డినేటర్లను నియమించి పార్టీ విస్తరణకు పక్కా ప్రణాళికలతో మిగతా... 2లో



## కవిత విషయంలో ఇరు పార్టీల డ్రామాలు

- ఈడీ తలచుకుంటే గంటలోపే అరెస్ట్ చేయొచ్చు: రేవంత్


**జగిత్యాల,మార్చి11 (ప్రజామంటలు):** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అంతా డ్రామా నడుస్తోందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్, బిజెపిలు డ్రామాను ఆడుతున్నాయని మండిపడ్డారు. నిజానికి ఈడీ తలుచుకుంటే ఎమ్మెల్సీ కవితను గంటలోపే అరెస్ట్ చేయొచ్చని రేవంత్ రెడ్డి అన్నారు. కవితను జైల్లో వేయడానికి ఇంత సేపా అని వ్యాఖ్యానించారు. ఇందంతా బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఆడుతున్న డ్రామాలని అన్నారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యంపేట చెరుకు ఫ్యాక్టరీ సందర్శన అనంతరం రేవంత్ మీడియాతో మిగతా... 2లో



## బండి సంజయ్ వ్యాఖ్యల దుమారం

- మండిపడ్డ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు
- సుమోటాగా స్వీకరించిన మహిళా కమిషన్
- ఢిల్లీలో బండి దిష్టిబొమ్మ దగ్ధంచేసిన శ్రేణులు
- తక్షణం క్షమాపణలు చెప్పాలని మహిళా నేతల డిమాండ్

**హైదరాబాద్/న్యూఢిల్లీ,మార్చి11(ప్రజామంటలు):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర మహిళా కమిషన్ బండి సంజయ్ పై సీరియస్ అయ్యింది. బండి చేసిన వ్యాఖ్యలను మిగతా... 2లో




## గరీబోళ్ల రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలి

### బీడీ పరిశ్రమను,చెక్కర ఫ్యాకరరీని నాశనం చేసిన బిజెపి, బీఆరేస్ ప్రభుత్వాలు

### పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి

**కోరట్ల మార్చ్ 11 (ప్రజా మంటలు):** రాష్ట్రంలో అన్నీ పరిశ్రమలను నాశనం చేసి, కార్మికులను రోడ్డున పడేస్తున్న బిజేపి, బీఆరేస్ పార్టీలను వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని, గరీబోళ్ల రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలని పిసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు.హాత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా "మార్పు కోసం" రేవంత్ రెడ్డి చేస్తున్న పాదయాత్ర ఈ కోరుట్ల చేరుకొన్న సందర్భంగా, జరిగిన సభలో పాల్గన్న రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎంతో మంది విద్యార్థుల త్యాగల ఫలితంగా తెలంగాణ వచ్చిందని, అలాంటి త్యాగల తెలంగాణ, ఇప్పుడు ఆకలి తెలంగాణగా మారిందని కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పనులు ఆవేదన కలిగిస్తున్నాయని విమర్శించారు.

కోరట్ల నియోజకవర్గం బీడీ పరిశ్రమకు పెట్టింది పేరని, అలాంటి బీడీ కార్మికుల కుటుంబాలు నేడు పడ్డాయని, ముత్యం పేట చెక్కర ఫ్యాక్టరీ తెరాస ప్రభుత్వం వచ్చిన ఆరు మాసాల్లో తెరిపిస్తామని కల్వకుంట్ల కవిత, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట ఇచ్చారని, ప్రభుత్వం ఎర్పడి ఎనిమిది సంవత్సరాలు గడిచిన ఆ ఊసే లేదని, ఇక ఎంపీ అరవింద్ నాటి సార్వత్రిక ఎన్నికల్లోపసుపు బోర్డు తెస్తానని బాండ్ పేపర్ తో రైతులకు మాట ఇచ్చి, ఇప్పుడు మొండి చేయి చూపించారని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే అని, కోరట్ల, మెట్టుపల్లి పట్టణాలు రెండు రెండు కళ్ల లాంటివని, అలాంటి పట్టణాలను అభివఅద్ధి చేసింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి గా ఉన్న జువ్వాడి రత్నాకర్రావు కాదా అని ప్రశ్నించారు.

రత్నాకర్ రావు మంత్రిగా ఉన్నప్పుడే కోరట్లకు వెటర్నరీ కాలేజీ,100పడకల ఆసుపత్రి వచ్చాయ, కాంగ్రెస్ హయాంలోనే అభివఅద్ధి జరిగిందని, ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు చేసింది ఏమి లేదని. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెక్కర ఫ్యాక్టరీ తెరిపిస్తామని, పసుపు బోర్డు కోసం కఅషి చేస్తామని అలాగే బీడీ పరిశ్రమను అభివఅద్ధి చేస్తామని చెప్పిన బిజేపి, బిఆర్ ఎస్ నాయకులు మొఖం చాటేశారని విమర్శించారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా గాంధీ అని, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించి మిగతా... 2లో



## ఈడీ విచారణతో
# ఢిల్లీలో హైటెన్షన్

**మొదటి పేజీ తరువాయి..**

కవితను అరెస్ట్ చేస్తే ఆందోళనలు చేసే అవకాశం ఉందని వచ్చిన సమాచారంతో పోలీసులు మరింత అలర్ట్ అయ్యారు. ఈ నేపథ్యంలో చాలాచోట్ల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇటు సీఎం కేసీఆర్ నివాసం వద్ద కూడా బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గుంపులు గుంపులుగా పబ్లిక్ ఉంటే చర్యలు తీసుకుంటామని వార్నింగ్స్ ఇచ్చారు. నిబంధనలు ఉల్లంఘిస్తే అరెస్టు చేస్తామని ఢిల్లీ పోలీసులు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు.. ర్యాలీలు, ధర్నాలకు అనుమతి లేదని ఢిల్లీ పోలీసులు ప్రకటించారు. బీఆర్ఎస్ కార్యకర్తలెవరూ ఈడీ ఆఫీస్ పరిసరాల్లో ఉండొద్దని.. అక్కడ 144 సెక్షన్ అమల్లో ఉందని స్పష్టం చేశారు. భద్రతా కారణాల రీత్యా ముందస్తు చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ఎమ్మెల్సీ కవితను విచారించనున్న నేపథ్యంలో ఈడీ ఆఫీస్ వైపునకు ఎవరూ రావొద్దని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. మైకుల్లోనూ పోలీసులు అనౌన్స్ మెంట్ చేశారు.

# కోమటిరెడ్డిపై చర్య తీసుకోవాల్సిందే

**మొదటి పేజీ తరువాయి..**

సుధాకర్ మీడియాతో మాట్లాడుతూ.. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన కొడుకుకు ఫోన్ చేసి బెదిరించారని తెలిపారు. తన కొడుకుకు ఫోన్ చేసి బూతుపదాలతో దూషించి చంపుతామని బెదిరించారన్నారు. ఈ మేరకు మాణిక్‌రావు ఠాక్రేకు ఫిర్యాదు చేశాను. ఈ అంశం ఏఐసీసీ పరిధిలోకి వెళ్లింది కనుక ఇక ఏమీ మాట్లాడను. పార్టీకి నష్టం చేసే చర్యలు చేయను. క్షమాపణలు చెప్పాలని కూడా అడగను. ఆయన వల్ల మునుగోడులో పార్టీకి నష్టం జరిగినా, పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు. వెంకట్ రెడ్డి క్షమాపణ చెప్పాలని నేను అడగలేదు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పార్టీని కోరాం. బడుగు, బలహీన వర్గాలకు పార్టీ అండగా ఉంటుంది. కోమటిరెడ్డికి బెదిరింపు ఫోన్లు ఎవరు చేస్తున్నారో తెల్వదు. నల్లగొండలో మేము ఫిర్యాదు చేస్తే ఎలాంటి చర్యలు లేవు. సోషల్ మీడియాలో ఎవరో ఏదో కామెంట్స్ చేశారని కార్యకర్తలను రోజంతా పోలీస్ స్టేషన్లో పెట్టారు. కోమటిరెడ్డికి బెదిరింపు కాల్స్ చేసేవాళ్ళపై చర్యలు తీసుకోవాలి' అంటూ చెరుకు సుధాకర్ డిమాండ్ చేశారు.

# జమ్మూలో ఆస్తిపన్ను వివాదం

**మొదటి పేజీ తరువాయి..**

ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ పిలుపునిచ్చిన బంద్‌కు అనేక సంఘాలు మద్దతు ఇచ్చాయి. షాపులు, వ్యాపార సముదాయాలను మూసివేశారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దిష్టి బొమ్మలను దహనం చేశారు. జమ్ముకశ్మీర్ హైకోర్టు బార్ అసోసియేషన్ కూడా ఈ బంద్‌కు మద్దతు తెలిపింది. దీంతో శనివారం కోర్టు వ్యవహారాలు నిలిచిపోయాయి. కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్ముకశ్మీర్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ) మనోజ్ సిన్హా తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలపై ప్రజలతోపాటు రాజకీయ పార్టీల నేతలు విమర్శిస్తున్నారు. గత ఐదేళ్లుగా ఎన్నికైన ప్రభుత్వం లేకుండా ఎల్జీ తీసుకుంటున్న నిర్ణయాలను ప్రశ్నిస్తున్నారు. జమ్ముకశ్మీర్‌ను బలవంతంగా విభజించ డంతో పాటు కేంద్ర పాలిత ప్రాంతంగా చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీరుపై మండిపడుతున్నారు. ఏకపక్ష నిర్ణయాల వల్ల ప్రజలపై ప్రభావం చూపుతున్నదని ఆరోపిస్తున్నారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు లేకుండా ప్రజలపై ఆస్తి పన్ను భారం మోపడం సరికాదని మాజీ సీఎం, ఎన్సీ నేత ఒమర్ అబ్దుల్లా దుయ్యబట్టారు. జమ్ముకశ్మీర్‌ను అక్రమంగా విభజించిన కేంద్ర ప్రభుత్వం తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. మరోవైపు ఆస్తి పన్ను విధింపుపై లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ) మనోజ్ సిన్హా తీసుకున్న నిర్ణయాన్ని జమ్మూ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు అరుణ్ గుప్తా తప్పుపట్టారు. ఎవరినీ సంప్రదించకుండానే ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. సామాన్య ప్రజల మనోభావాలు, బాధల గురించి కేంద్ర పరిపాలనా యంత్రాంగానికి పట్టడం లేదని దుయ్యబట్టారు. కాగా, జమ్ము బంద్‌పై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్ముకశ్మీర్‌లో దేశంలోనే చాలా తక్కువగా ఆస్తి పన్నులు ఉన్నాయని తెలిపారు. ప్రజల ప్రయోజనాలు తమకు ముఖ్యమని చెప్పారు. ఆస్తి పన్ను విధింపుపై చర్చకు తాను సిద్ధమేనని ఆయన అన్నారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలపై
# బీఆర్ఎస్ ఆగ్రహం

**మొదటి పేజీ తరువాయి..**

ఆరోపించారు. బండి సంజయ్ వెంటనే ఎమ్మెల్సీ కవితకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. కుత్బుల్లాపూర్‌లోని ఐడీపీఎల్ చౌరస్తాలో నిరసన తెలిపారు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుంటే.. పదవిలో ఉన్న ఒక మహిళా నాయకురాలిపై నోటికొచ్చినట్టు మాట్లాడటం తగదన్నారు. ఇలాంటి వారిని దేశంలో తిరగనివ్వ వద్దని అన్నారు. బండి సంజయ్ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని, బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అన్నారు. లేకపోతే బండి సంజయ్ ఇంటి మీద, ఫ్యామిలీ మీద దాడులు చేయడానికైనా సిద్ధమని అన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా బీఆర్ఎస్ పార్టీ ఎదుర్కొంటుందని ఆ పార్టీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు చెప్పారు. బండి సంజయ్ ది నరం లేని నాలుకని అన్నారు. కవిత ఏ తప్పు చేయలేదని.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ 90 స్థానాల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## కవిత విషయంలో ఇరు పార్టీల డ్రామాలు

**మొదటి పేజీ తరువాయి..**

మాట్లాడారు. కవిత అరెస్ట్ అయితే కేసీఆర్ వీధుల్లోకి వచ్చి ఆందోళన చేస్తారని.. బీఆర్ఎస్ ఆందోళనతో బీజేపీ కూడా రోడ్డెక్కుతుందన్నారు. ఇదంతా ప్రశాంత్ కిషోర్ స్ట్రాటజీ అని విమర్శించారు. ఇకపోతే పసుపు



రైతులను బీజేపీ ఎంపీ అర్వింద్ మోసం చేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పసుపు బోర్డు తీసుకొస్తామని చెప్పి బాండ్ పేపర్ రాసిచ్చిన అర్వింద్ ఇచ్చిన హామీ అమలు చేయలేదన్నారు. చెరుకు ఫ్యాక్టరీ రీ ఓపెన్ చేయకుంటే ఫ్యాక్టరీ గేటుకు ఉరేసుకుంటానని చెప్పిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మాట తప్పారని ఎద్దేవా చేశారు. రైతులను మోసం చేసిన బీఆర్ఎస్, బీజేపీలను వచ్చే ఎన్నికల్లో భూ స్థాపితం చేయాలన్నారు.

# మహారాష్ట్రలో పార్టీ విస్తరణకు బిఆర్ఎస్ యత్నాలు

**మొదటి పేజీ తరువాయి..**

సాగుతున్నామని పేర్కొన్నారు. కిన్వాత్ తాలూకాలో దయాళ్ దనోరా గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ వరకు అభ్యర్థుల ఎంపిక చేసి, ప్రచారాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. తెలంగాణలో అమలవుతున్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయా రాష్ట్రాల ప్రజలు బలంగా కోరుకుంటున్నారని, ప్రజల ఆకాంక్ష మేరకు బీఆర్ఎస్ ఎన్నికల్లో పోటీ చేయడానికి సమయత్తం అవుతుందని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ నాందేడ్ సభ తర్వాత మహారాష్ట్రలో బీఆర్ఎస్ పార్టీకి అనూహ్య మద్దతు లభిస్తుందని పేర్కొన్నారు.

టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ తొలినాళ్లలో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయదుంధుభి మోగించిందని, అదే స్ఫూర్తితో మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఱాంరావ్ బాపూ మహరాజ్ గిరిజనుల ఐక్యత కోసం అహర్నిశలు కృషి చేశారని, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. కిన్వాత్ తాలూకాలో దయాళ్ దనోరా గ్రామంలో ప్రముఖ ఆధ్యాత్మిక గురువు రాంరావ్ బాపూ మహరాజ్



విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక పీఠాధిపతిగా ధర్మపరిరక్షణ, బంజారాల శ్రేయస్సు కోసం విశేష సేవలందించారని తెలిపారు. సమాజంలో అందరూ చదువుకుని క్రమశిక్షణతో మెలగాలని, ఆత్మగౌరవంతో జీవించాలని ఆయన బోధించారని పేర్కొన్నారు.

## గరీబోళ్ల రాజ్యం రావాలంటే
# కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలి

**(మొదటి పేజీ తరువాయి)**

సోనియా గాంధీ కానుక ఇస్తారని, వచ్చే ప్రభుత్వం మాదే అని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవనరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆడలూరి లక్ష్మణ్ కుమార్, జువ్వాడి నర్సింగరావ్, జువ్వాడి కఅష్ణారావు, తిరుమల గంగాధర్ ఇంకా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గన్నారు.

### అయిలాపూర్ నుండి పాదయాత్ర ప్రారంభం

హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ధర్మారం, అయిలాపూర్ నుండి పాదయాత్ర కొనసాగించిన రేవంత్ మార్గమధ్యలో కిషన్



రావుపల్లె గ్రామంలోని మ్యాదరి రాజయ్య కుటుంబాన్ని కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్యాస్ సిలిండర్ రూ.500లకే అందిస్తామని మరియు మ్యాదరి కులస్తులకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పేదల బతుకులు బాగుపడాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అందుకే చేతు గుర్తుకు ఓటెయ్యాలంటూ రాజయ్య కుటుంబంతో ఆత్మీయంగా ముచ్చటించారు.

### హడావుడిగా హాత్ సే హాత్ జోడో యాత్ర

రేవంత్ రెడ్డి కోరుట్ల మండలంలో నిర్వహించిన పాదయాత్ర హడావుడిగా సాగింది. పాదయాత్రలో సమన్వయలోపం కొట్టచ్చినట్లు కనబడింది. స్థానిక నాయకత్వ లేమి వల్ల దారిలో ఉన్న కార్యకర్తలను పలకరించే ఏర్పాట్లు కూడా చేయలేక పోయారు. వలస నాయకుల హడావిడే తప్ప క్షేత్రస్థాయిలోని కార్యకర్తలను, చిన్న నాయకులను పట్టించుకోలేదనే విమర్శలు వచ్చాయి. ధర్మారంలో జండా ఎగరేసిన రేవంత్ రెడ్డి, అయిలాపూర్, కిషన్ రావ్ పల్లె చేరుకోగానే మహిళలు, కార్యకర్తలు రేవంత్ రెడ్డికి మంగళహారతులతో స్వాగతం పలికారు. అయిలాపూర్ మీదుగా పాదయాత్ర కోరుట్లకు చేరుకుంది. ధర్మారంలో



ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కార్యకర్తలు రేవంత్ అలా వచ్చి ఇలా వెళ్లిపోవడంతో నిరాశ చెందారు.

అయిలాపూర్ అంబేద్కర్, నెహ్రూ విగ్రహాల వద్ద పూలదండలతో వేచి ఉన్న కార్యకర్తలు రేవంత్ రెడ్డి కనీసం అటువైపు చూడకుండా వెళ్లిపోవడంతో నిరాశగా వెనుదిరిగారు. రానున్న ఎన్నికలే లక్ష్యంగా చేపట్టిన ప్రతిష్టాత్మక యాత్రలో రేవంత్ ఇలా హడావుడిగా వచ్చి వెళ్లిపోవడం చర్చనీయమైంది.

# కవిత అరెస్ట్ లేనట్టే..!

**మొదటి పేజీ తరువాయి..**

కేసీఆర్ నివాసానికి కవిత బయల్దేరారు. అయితే ఈడీ ఆఫీసు నుంచి కవిత బయటకు రాగానే ఆమె మద్దతుదారులు జై బీఆర్ఎస్.. జై కవితక్క అంటూ నినదించారు. ఇదిలా ఉంటే.. ఈడీ ఆఫీసు దగ్గర పోలీసులు హై అలర్ట్ ప్రకటించడం, మీడియాను, బీఆర్ఎస్ కేడర్‌ను ఈడీ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో లేకుండా పోలీసులు దూరంగా పంపారు. దీంతో.. కవిత బయటికి రాగానే అరెస్ట్ చేస్తారని ఢిల్లీలో వార్తలు చక్కర్లు కొట్టాయి. కార్యాలయం దగ్గర వాతావరణాన్ని చూసిన బీఆర్ఎస్ కార్యకర్తలు, మంత్రులు ఒకింత టెన్షన్ పడ్డారు. ఇకపోతే ఏం విచారించారన్న దానిపైనే ఇప్పుడు అందరూ అంచనా వేస్తున్నారు. ఢిల్లీ మద్యం పాలసీలో మార్పులు, ఈ మార్పులు చేర్పులు వెనుక ఎవరెవరి పాత్ర ఉంది.. మనీష్ సిసోడియాతో పరిచయం ఎలా ఏర్పడింది..!? ఢిల్లీ గవర్నమెంట్‌కు సౌత్‌గ్రూప్‌నకు మధ్యవర్తి మీరేనా.. వంటి ప్రశ్నలతో సమాధానాలు రాబట్టారని సమాచారం. ఢిల్లీ మద్యం వ్యాపారంతో మీకున్న సంబంధం, లిక్కర్ స్కామ్‌లో మీ పాత్ర ఉందా.. లేదా., అరుణ్ రామచంద్ర పిళ్ళై మీకు బినామీనా కాదా..?, మీ ప్రతినిధని పిళ్ళై చెప్పిన దాంట్లో నిజమెంత..? అతనితో ఆర్థిక లావాదేవీలు ఏమైనా జరిగాయా..?, రామచంద్రతో వ్యాపారం చేస్తే నాతో చేసినట్లే అని మీరు చెప్పలేదా..?, సౌత్‌గ్రూప్ తో మీకున్న సంబంధాలేంటి..?.. ఛార్టెడ్ ఫ్లైట్‌లో వెళ్లి రూ. 130 కోట్లు లంచం ఇచ్చారా..? 30 కోట్లు డబ్బు ఎక్కడ్నుంచి వచ్చింది.. ఎవరిచ్చారు..?, ఫ్లైట్‌ను ఎవరు సమకూర్చారు..?, ఆరోపణలు ఎదుర్కొం టున్న వారిని ఎప్పుడైనా కలిశారా.. వంటి ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారని అంటున్నారు. ఫేస్‌టైమ్‌లో మీరు సమీర్ మహేంద్రుతో మాట్లాడారా.. లేదా..? శరత్ చంద్రారెడ్డిని ఎన్నిసార్లు కలిశారు..? శరత్ చంద్రాతో తరుచూ మాట్లాడాల్సిన అవసరం ఏంటి..? ఆధారాలు మాయం చేసేందుకు సెల్‌ఫోన్లు ధ్వంసం చేశారా..?. సెల్‌ఫోన్లు ఎందుకు ధ్వంసం చేశారు..? . గోరంట్ల బుచ్చిబాబుకు మీకున్న సంబంధ మేంటి..?ఈ ప్రశ్నలతో పాటు వీటితో ముడిపడిన పలు అనుబంధ ప్రశ్నలను సంబంధిత వివరాలను కవితను ఈడీ అధికారులు ప్రశ్నించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రధానంగా శనివారం జరిగిన విచారణ మొత్తంలో కవిత మొబైల్ ఫోన్లు ధ్వంసం చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలు, స్కామ్‌లో సౌత్ గ్రూప్ పాత్రపై విచారించారని సమాచారం. అంతేకాకుండా అరుణ్ పిలళై రిమాండ్ రిపోర్ట్ ఆధారంగా కవితపై ప్రశ్నల వర్షం కురిపించారని తెలుస్తోంది. మాజీ ఆడిటర్ బుచ్చిబాబు వాట్సాప్ చాట్ ఆధారంగా కూడా ప్రశ్నలు అడిగారని సమాచారం. కవిత-పిళ్ళై ఇద్దర్నీ కాన్‌ఫ్రాంటేషన్ ఇంటరాగేషన్ ద్వారా అధికారులు విచారించారని తెలుస్తోంది. కవితతో పాటు మొత్తం 9 మందిని ఈడీ అధికారులు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. మనీష్ సిసోడియా, కవిత, అరుణ్ రామచంద్రన్ పిళ్ళై, దినేష్ అరోరా, బుచ్చిబాబు, సిసోడియా మాజీ కార్యదర్శి అరవింద్, ఎక్సైజ్ శాఖ మాజీ అధికారులు కుల్దీప్ సింగ్, నరేంద్ర సింగ్‌లను విడివిడిగా, కలిపి ఈడీ ప్రశ్నించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మొత్తంగా కవితను అనేక ప్రశ్నలు అడగడం



ద్వారా ఆమె చెప్పిన సమాధానాలు రికార్డు చేశారు. సౌత్ గ్రూప్ ద్వారా 100 కోట్ల రూపాయల ముడుపులను ఆప్ పార్టీకి ఇచ్చినట్లు సిసోడియా, పిళ్లయ్, బుచ్చిబాబు, మాగుంట రాఘవరెడ్డిలు ఇచ్చిన సమా చారం ఆధారంగా కవితను ప్రశ్నించారు. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ సెక్షన్ 50 కింద కవిత స్టేట్‌మేంట్ రికార్డ్ చేశారు. విచారణ సందర్భంగా లిక్కర్ స్కాం గురించి నాకేం తెలియదని.. నేను కుట్రదారుని కాదు అని స్పష్టం చేశారని అన్నట్లు తెలుస్తోంది. ఎలాంటి ఆధారాలు ధ్వంసం చేయలేదంటూ ఈడీ ప్రశ్నలకు సమాధానం ఇచ్చారని అంటున్నారు. కవితను ప్రశ్నించే సమయంలో.. అరుణ్ పిళ్లయ్ కూడా అక్కడే ఉన్నారు. గత విచారణలో కవిత బినామీ అంటూ ఆయన ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా.. రిమాండ్ రిపోర్టులో కవిత పేరును ప్రస్తావించారు. ఆ తర్వాత తన స్టేట్ మెంట్ ఉప సంహరించుకుంటు న్నట్లు పిళ్లయ్ రిట్ పిటీషన్ దాఖలు చేశారు. ఇప్పుడు. ఆయన సమక్షంలోనే కవితను ఇంటరాగేషన్ చేయటం విశేషం. ఇకపోతే కవిత ధర్నా కోసం 9ననే ఢిల్లీకి చేరుకున్నారు. 10న ధర్నా చేపట్టిన తరవాత 11న హాజరువతానని చెప్పి హాజరయ్యారు. ఆమెకు అండగా మంత్రులు,ఎంపిలు, ఎమ్మెల్యేలు, లీగల్ టీమ్ ఢిల్లీలోనే మకాం వేసింది. మంత్రి కెటిఆర్, హరీష్ రావులు ముందుగానే కవితతో చర్చించి ప్రిపేర్ చేసి విచారణకు పంపారని తెలుస్తోంది. దేనికైనా ధైర్యంగా సమాధానం చెప్పాలని సూచించారని సమాచారం. మొత్తంగా తొలిరోజు విచారణ తరవాత ఇక 16న మరోమారు విచారణలో మరిన్ని విషయాలు రాబట్టే అవకాశం ఉంది.

# తండ్రి చేతిలో లైంగిక వేధింపులకు గురయ్యా

### ఢిల్లీ మహిళా కమిషన్ అధ్యక్షురాలు స్వాతి మాలివాల్

**న్యూఢిల్లీ,మార్చి11 (ప్రజామంటలు):** ఢిల్లీ మహిళా కమిషన్ అధ్యక్షురాలు స్వాతి మాలివాల్.. తన జీవితంలో చోటుచేసుకున్న ఓ చేదు జ్ఞాపకాన్ని గురించి వెల్లడించారు. తాను చిన్నపిల్లగా ఉన్నప్పుడు తన తండ్రే తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆమె చెప్పారు. అతను ఎప్పుడూ నన్ను కొడుతూ ఉండేవాడని, అందుకే అతనికి కనపడకుండా మంచం కింద దాక్కునే దాన్నని తెలిపారు. అదేవిధంగా హోలీ పండుగ రోజు కొందరు యువకులు జపాన్ మహిళకు రంగులు పూసిన ఘటనపై కూడా స్వాతి మాలివాల్ స్పందించారు. ఆమె సాయం కోసం కేకలు వేస్తున్నా వినిపించు కోకుండా రంగులు పూయడం లైంగిక వేధింపుల కిందకే వస్తుందని చెప్పారు. ఈ విషయంలో తాము ఢిల్లీ పోలీసులకు నోటీసులు ఇచ్చామని ఆమె తెలిపారు. నిందితులను గుర్తించి జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు.

# ధీమాగా ఎమ్మెల్సీ కవిత

**మొదటి పేజీ తరువాయి..**

సమాచారం. ఇదిలావుంటే ఈడీ ఆఫీస్‌కు వెళ్లే క్రమంలో.. ఆ ఆఫీస్‌లో కూర్చున్న తర్వాత కవిత ముఖంలో కనిపించిన ఆందోళన, భయానికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బయటకు పిడికిలి బిగించి బీఆర్ఎస్ శ్రేణులకు అభివాదం చేస్తూ ధీమాగా కనిపిస్తున్నా.. అరెస్ట్ తప్పదనే నైరాశ్యం కవిత ముఖంలో స్పష్టంగా కనిపించింది. ఆమె కళ్లలో ఆ భయం కొట్టొచ్చినట్లు కనిపించిందని చెప్పడానికి తాజాగా వైరల్ అవుతున్న కవిత కళ్లకు సంబంధించిన ఫొటోలే కారణం. ఇటీవల తెలంగాణ శాసనమండలిలో కూడా ఈ తరహా భయం, తత్తరపాటు కవితలో కనిపించాయి. శాసనమండలిలో కేటీఆర్, కవిత పక్కపక్కనే కూర్చుని సీరియస్‌గా మాట్లాడుకుంటున్న దృశ్యాలు లిక్కర్ స్కాం కేసులో కలవరపాటును బహిర్గతం చేశాయి. పైగా.. కేటీఆర్ శాసనమండలిలో మాట్లాడుతున్న సందర్భంలో కూడా ఆ వెనుకే కూర్చున్న కవిత ఎంతో ముభావంగా కనిపించారు. ఆమె ముఖంలో భయం, తత్తరపాటు స్పష్టంగా కనిపించాయి.మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్ కు సంబంధించి రెండు గంటలుగా కవిత ఈడీ విచారణ కొనసాగుతోంది. కవితను ముగ్గురు అధికారుల బృందం ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఢిల్లీ లిక్కర్ స్కాం లో కవిత పాత్ర, నిందితులతో ఉన్న సంబంధాలు, ఇండోస్పిరిట్స్ కంపెనీలో వాటాలు, 100 కోట్ల ముడుపుల వ్యవహారంపై కవితను ఈడీ ప్రశ్నిస్తోంది. ఇప్పటి వరకు ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత పాత్రపై సేకరించిన ఆధారాలు సాక్ష్యాలతో కవితను ప్రశ్నిస్తోంది. మౌఖికంగా, లిఖితపూర్వకంగా కవిత స్టేట్‌మెంట్‌ను అధికారులు రికార్డు చేస్తున్నారు. అరుణ్ పిళ్ళై, బుచ్చిబాబు, అభిషేక్, శరత్ చంద్రారెడ్డి, మాగుంట రాఘవ, సమీర్ మహేంద్రు, అమిత్ అరోరాఇచ్చిన సమాచారంతో కవితను ఈడీ అధికారులు ప్రశ్నిస్తున్నారు.

# రావణాసురుడిగా నరేంద్ర మోడీ

### పోస్టర్లతో విమర్శలకు తెరతీసిన బిఆర్ఎస్

**హైదరాబాద్,మార్చి11 (ప్రజామంటలు):** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఇడి విచారణకు వ్యతిరేకంగా ఆ పార్టీ నేతలు వినూత్నంగా నిరసన తెలిపారు. టీవీలో వచ్చే అడ్వర్టైజ్‌మెంట్ మాదిరిగా బిఆర్ఎస్ నేతలు వాల్‌పోస్టర్లను అంటించారు. ఇక ఏకంగా ప్రధాని నరేంద్రమోడీని రావణాసురుడిగా చూపిస్తూ పెద్ద కటౌట్ పెట్టారు. ఆ కటౌట్‌లో 'ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసేవాడు, వంచనకు తాతలాంటివాడు' అని కొటేషన్స్ ఉన్నాయి. టైడ్ సర్ఫ్ యాడ్ మాదిరిగా.. రైడ్ అనే యాడ్ పేరుతో పోస్టర్లనంటించారు. ఈ పోస్టర్లలో ప్రస్తుత కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, పశ్చిమబెంగాల్ బెజిపి నేత సువేందు అధికారి, ఏపీ ఎంపి సుజనా చౌదరి, కేంద్ర మాజీ మంత్రి నారాయణ్ రాణె ఫొటో లున్నాయి. వీరందరూ సోదాలకు ముందు.. ఆ తర్వాత అన్నట్టుగా పోస్టర్లలో అర్థం వచ్చేలా ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. అయితే ఇందులో కవితకు మాత్రం రైడ్‌కు ముందు ఆ తర్వాత ఎలాంటి మరకలు అంటకుండా ఉన్నారనే అర్థం వచ్చేలా పోస్టర్లు ఏర్పాటు చేశారు. ఈ పోస్టర్లలోనే బై.. బై మోడీ అనే హ్యాష్ ట్యాగ్ పెట్టారు. ఈ పోస్టర్లు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

# ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారం

### మూడు జిల్లాల పరిధిలో మూతపడ్డ వైన్ షాప్స్

**హైదరాబాద్,మార్చి11 (ప్రజామంటలు):** హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఎన్నిక నేపథ్యంలో మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్ అయ్యాయి. 13న ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో ఆ మూడు జిల్లాల పరిధిలోని మద్యం దుకాణాలను మార్చి



11 సాయంత్రం 4 గంటల నుంచి మార్చి 13 సాయంత్రం 4 గంటల వరకు మూసేయాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలు అతిక్రమించిన వైన్స్‌లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మార్చి 13న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగనుంది. మార్చి 16న ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు. కాగా మహబూబ్ నగర్ - రంగారెడ్డి - హైదరాబాద్ టీచర్ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి పదవీకాలం మార్చి 29తో, హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ సయ్యద్ హసన్ జాఫ్రీ పదవీకాలం మే 1తో ముగియ నున్నది. దీంతో ఈ రెండు స్థానాల భర్తీకి కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది.

## రాజ్‌భవన్ ముందు
# మేయర్ ఆందోళన

**బండి సంజయ్, గవర్నర్‌కు వ్యతిరేకంగా నినాదాలు**

**రాజ్‌భవన్ గేటుకు వినతిపత్రం అతికింపు**

**అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేత**

**హైదరాబాద్,మార్చి11 (ప్రజామంటలు):** బిఆర్ఎస్ ఆందోళనతో రాజ్‌భవన్ ముందు ఉద్రిక్త నెలకొంది. ఆందో ళనకు దిగిన జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బండి సంజయ్ పై ఫిర్యాదు చేసేందుకు జీహెచ్‌ఎంసీ మేయర్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత ఆధ్వర్యంలో మహిళా కార్పొరేటర్లు, పలువురు మహిళా నేతలు రాజ్ భవన్‌కు



వచ్చారు.అయితే గవర్నర్ తమిళిసై అపాయింట్ మెంట్ ఖరారు కాలేదని రాజ్ భవన్ వర్గాలు తెలిపాయి. దీంతో మేయర్, మహిళా కార్పొరేటర్లు రాజ్ భవన్ ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు. వినతి పత్రాలను రాజ్ భవన్ గోడకు అంటించారు. బీజేపీకి, గవర్నర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉదయం నుంచి గవర్నర్ అపాయింట్ మెంట్ అడిగినా ఇవ్వడం లేదని కార్పొరేటర్లు ఆరోపించారు. గవర్నర్ అపా యింట్‌మెంట్ ఇచ్చే వరకు ఆందోళన చేస్తామన్నారు. బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలని ఎమ్మెల్యే గొంగిడి సునీత డిమాండ్ చేశారు. భారీగా మోహరించిన పోలీసులు మేయర్‌తో పాటు మహిళా నేతలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.. బండి సంజయ్పై జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నిప్పులు చెరిగారు. కవితను కించపరిచేలా మాట్లాడిన బండి సంజయ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహాలకు
# పుస్తె మట్టెలు అందించిన ముక్కెర

**నర్మెట్ట మార్చి 11 (ప్రజామంటలు) :** మండల కేంద్రంలోని వంగ మాధవి –సుధాకర్ కుమార్తె అక్షయ(స్వాతి) వివాహానికి మరియు నర్మెట్ట మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన కుంటి విజయ – పర్శయ కుమార్తె సుమలత వివాహాలకు, బిజెపి



రాష్ట్ర నాయకులు సామాజికవేత్త ముక్కెర తిరుపతి రెడ్డి పుస్తె మట్టెలు అందించారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ,మాకు విరాళంగా పుస్తె మట్టెలు అందించిన ముక్కెర తిరుపతి రెడ్డి మరియు బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వీరితో పాటు బిజెపి నర్మేట మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిన్నిటి శ్రీనివాస్ రెడ్డి, మ్యాకల రమేష్, మండల కార్యదర్శి గంగం ప్రభాకర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కందకట్ల ఉపేందర్, రాజు, కొమురెల్లి, బ్రహ్మాచారి, మోహన్, అశోక్, ఢిల్లీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అగాపేలో విద్యార్థులే
# ఉపాధ్యాయులైన వేళ

**జనగామ మార్చి 11 (ప్రజామంటలు):** అగాపే గుడ్ షెఫర్డ్ హైస్కూల్ సంజయ్ నగర్ జనగామలో విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ



ప్రోగ్రాంలో పాఠశాల కరస్పాండెంట్ కె. జయమని జాన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవోగా అరవింద్, డిప్యూటీ డిఇఓగా కీర్తి రాణి, ఎంఈఓ గా ధీరజ్ , ఆర్జీడిగా ప్రవీణ్, కరస్పాండెంట్ గా స్పందన ప్రిన్సిపాల్ గా విశాల్, ఇన్చార్జిగా ప్రేమ్ సుందర్ వారి వారి పాత్రలు పోషించి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కరెస్పాండెంట్ జయమని జాన్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆశించారు.

## పాఠశాలల్లోఎఫ్ఎల్ఎన్
# జిల్లా స్థాయి పరిశీలన బృందం తనిఖీలు

**జనగామ మార్చి 11 (ప్రజామంటలు):**జనగామ మండల పరిధిలోని ఎస్ శామీర్ పేట, పెద్దరాంచెర్ల, ఓబుల్ కేశవాపూర్, మరిగడి,చీటకోడూర పాఠశాలలో



ఎఫ్ఎల్ఎన్ జిల్లా స్థాయి పరిశీలన బృందం తనిఖీ చేసింది. ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం తో పాటు,ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ పరిశీలన బృందం జిసిడిఓ గౌసియా బేగం నేతృత్వంలో శ్రీనివాసరావు, వెంకట్,రేణుకుంట్ల మురళి,అనిల్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాపకు తల్లి పాలే ముద్దు

**జనగామ మార్చి11 (ప్రజామంటలు):** జనగామ ఎం సి హెచ్ హాస్పిటల్ లో శనివారం బేబీ ఫ్రెండ్లీ హాస్పిటల్ ఇనిషియేటివ్ అక్రిడేషన్ నేషనల్ ఎక్స్టర్నల్ యాక్సిసర్ డాక్టర్ రూప మరాటే తల్లి పాల ప్రాముఖ్యతను వివరించారు. న్యూట్రిషన్ ఈస్ట్ తల్లి పాలు తప్ప పాల పౌడర్లు పాల సీసాలు వాడవద్దని అన్నారు. ఐ ఎం ఎస్




యాక్ట్ ఇంప్లిమెంటేషన్ మీద మాతా శిశు హాస్పిటల్ లో పుట్టిన ప్రతి బేబీకి కూడా తల్లిపాలే తాగించాలని, పుట్టిన గంటలో తాగించాలని, 99% పుట్టిన పిల్లలకు పుట్టిన గంటలో పట్టి తల్లిపాలు తాగించాలని అన్నారు. బజార్లో దొరికే పాల పౌడర్లను పాల సీసాలను వాడొద్దని అమలు నూటికి నూరు శాతం అమలు చేయాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు, డాక్టర్లు, సిస్టర్స్ పాల్గొన్నారు.

# బుగ్గారం "జిపి నిధుల దుర్వినియోగం" పై 14న విచారణ

- లోకాయుక్త, కలెక్టర్ ల ఆదేశాలు జారీ
- ప్రాంతేతర అధికారికి విచారణా బాధ్యతలు
- ముచ్చటగా మూడో విచారణ
- పోలీస్ బందోబస్తు కోరిన పిర్యాదు దారుడు చుక్క గంగారెడ్డి

**బుగ్గారం / జగిత్యాల జిల్లా మార్చి 11 (ప్రజామంటలు) :** జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామపంచాయతీ లో జరిగిన ""నిధుల దుర్వినియోగం"", ఇతర అంశాలపై ఈనెల 14న ప్రాంతేతర అధికారిచే విచారణ జరుగనుంది. లోకాయుక్త, కలెక్టర్ పంచాయతీ విభాగం జగిత్యాల నుండి జారీ అయిన ఆదేశాల మేరకే ఈ విచారణ కొనసాగనుంది. బుగ్గారం గ్రామ పంచాయతీ నందు జరిగిన భారీ నిధుల దుర్వినియోగం, ఇతర పలు కీలక అంశాలపై చుక్క గంగారెడ్డి గతంలోనే లోకాయుక్తకు, ఉన్నతాధికారులకు పిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. కాగా లోకాయుక్త జారీ చేసిన ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ కూడా ఆదేశాలు జారీ చేస్తూ విచారణ జరిపి నివేదిక సమర్పించాలని జిల్లా పంచాయతీ అధికారులకు సూచించారు. ఈమేరకు ప్రాంతేతర అధికారి అయిన మెటుపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయం నుండి విచారణకు నోటీసులు జారీచేశారు.

**ముచ్చటగా మూడోసారి విచారణ**

గతంలో రెండు సార్లు, 2020 సెప్టెంబర్ 19న మొదటిసారి, 2022 జూన్ 28న రెండోసారి బుగ్గారం గ్రామపంచాయతీ యందు నిధుల దుర్వినియోగం విషయంలో విచారణ లు జరిగాయి. కానీ అధికారులు సక్రమంగా విచారణ జరుపలేదని, అవినీతికి పాల్పడి వాస్తవాలను కప్పిపుచ్చి ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు అందజేశారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్ కు, లోకాయుక్తకు సామాజిక, హక్కుల, సమాచార హక్కు చట్టం కార్యకర్త చుక్క గంగారెడ్డి పిర్యాదు చేసారు. అట్టి పిర్యాదుల మేరకే నేడు స్థానికేతర అధికారిచే విచారణ జరుపుతున్నట్లు సమాచారం.




**పోలీస్ బందోబస్తు కోరిన చుక్క గంగారెడ్డి**

విచారణ సమయంలో ఎలాంటి అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలు, రాజకీయ పరిణామాలు చోటుచేసుకోకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని బుగ్గారం పోలీసులకు చుక్క గంగారెడ్డి విజ్ఞాపన పత్రం అందజేశారు.

# ఆకట్టుకున్న లీడ్ - ఏసార్కే స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**భీమదేవరపల్లి మార్చి 11 (ప్రజామంటలు) :** మండలంలోని ముల్కనూర్ ఎస్ ఆర్ కే లీడ్ స్కూల్లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ను పాఠశాల ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి అప్పని వెంకటేశ్వరరావు, లీడ్ ఏఈఎం నరేష్ కుమార్, విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ కోటేశ్వర్ హాజరయ్యారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థులు కాన్సెప్ట్ బేస్డ్ ఆధారంగా తయారు చేసిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు టీవీ, ట్యాబ్ ద్వారా విద్యార్థులకు అందించే విద్యను ప్రత్యక్షంగా చూపించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులకు లీడ్ కరికులం ద్వారా నాణ్యమైన విద్యను అందించడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ప్రతి విద్యార్థికి ప్రాథమిక దశలోనే చదవడం రాయడం రావాలని అన్నారు. లీడ్ ఎఈఎం నరేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో టాప్ 50 లో ఎస్ ఆర్ కే 32వ స్థానంలో ఉండడం అభినందనీయమని అన్నారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలలో 10 వ, స్థానంలో ఉందని, ఈ ఘనత సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు. కోటేశ్వర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడంలో ఎస్ ఆర్ కే ముందు ఉండడం అభినందనీయమని అన్నారు. అనంతరం లీడ్ కరికులంలో సూపర్ టీచర్ ట్రైనింగ్ పొందిన అధ్యాపక బృందమునకు మండల విద్యాధికారి చేతుల మీదుగా లీడ్ అకాడమీ సర్టిఫికెట్లను








అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కృష్ణ, రాజు, కవిత, శ్వేత, స్వాతి, స్రవంతి, మానస, కే. స్రవంతి, కే. శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీలేని రుణాలతో పేద అతివల జీవనోపాధికి ఊతం

- కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

**కోరుట్ల మార్చ్ 11 (ప్రజా మంటలు) :** స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకల సందర్భంగా కోరుట్ల కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వడ్డీలేని రుణాలతో మహిళలు ఆర్థికంగా ప్రయోజనం పొందుతారని అన్నారు. ప్రతీ మహిళా స్వశక్తితో ఎదిగేలా ఊతమివ్వడానికే రుణాలు మంజూరు చేసినట్టు, రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. స్త్రీలు, తమ కుటుంభాన్ని వదిలి, తమ ఆశయాలను వదిలి పురుషునికి, పిల్లలకు, కుటుంభానికి తమ సర్వస్వం దారపోసి కుటుంభాన్ని తమ బిడ్డల భవిష్యత్ ను తీర్చిదిద్దటం కొరకు ఎంతో త్యాగం చేస్తారని అటువంటి స్త్రీలను కించపర్చటం, అగౌరవపచడం మంచిది కాదని సూచించారు. ఈ విషయాలు దృష్టిలో పెట్టుకుని మన ముఖ్యమంత్రి కేసీఆర్ స్త్రీలు అన్నీ రంగాలలో ముందుండాలని వారికి సమాజంలో సమాన స్థానం, గౌరవం దొరకాలని గొప్ప ఆలోచనతో ఎన్నో కార్యక్రమాలు రూపకల్పన చేసి చిత్తశుద్ధితో అమలుపరిచి ఆడబిడ్డలలో ఆత్మ స్థైర్యాన్ని నింపుతున్నారని వెల్లడించారు. ముఖ్యమంత్రి శిష్యులుగా ప్రభుత్వంలో ఒక ముఖ్య పాత్రలో ఉన్న మేమందరం కూడా మహిళల అభివృద్ధికి



శాయశక్తుల కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, మునిసిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్, వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, కమిషనర్ అయాజ్, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో 20న కేటీఆర్ సభ

- అభివృద్ధి పనులను వేగవంతం చేయండి
- ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

**హుస్నాబాద్ 11 మార్చి (ప్రజా మంటలు) :** ఈ నెల 20 న జరిగే హుస్నాబాద్ హైస్కూల్ వజోత్సవ కార్యక్రమానికి మంత్రి కేటీఆర్ హాజరై, పూర్వ విద్యార్థులతో సమావేశంలో పాల్గొంటారని, పలు అభివృద్ధి కర్యక్రమాలకు శంఖుస్థాపన చేస్తారని ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తెలిపారు. తదుపరి జరిగే సభకు భారీ జన సమీకరణ చేస్తున్నామని అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సందర్శించారు. హుస్నాబాద్ పట్టణంలోని జడ్పీ హైస్కూల్ రెండు కోట్ల ఇరువై ఐదు లక్షలతో నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, మూడు కోట్ల యాభై లక్షలతో ఎల్లమ్మ చెరువు సుందరి కరుణ పనులను రెండు కోట్ల రూపాయలతో దోబీ ఘాట్ పనులన కోటి 20 లక్షల రూపాయలతో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ను రెండు కోట్ల యాభై లక్షలతో నిర్మించే ఎసిపి ఆఫీసును కోటి రూపాయలతో నిర్మించే ఇండోర్ స్టేడియం, 10 లక్షల తో నిర్మించే బస్తి దావకాన 16 కోట్ల 50 లక్షలతో నిర్మించిన 268డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎం ఎల్ ఏ ఈ సందర్భంగా పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు ఆర్టీసీ డిపో గ్రౌండు లో సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ చైర్



పర్సన్ ఆకుల రజిత వెంకన్న ,అక్కన్నపెట్ ఎం పి పి లక్ష్మి బీలు నాయక్ ,అక్కనపేట్ , జెడ్పీటీసీ భూక్యా మంగా శ్రీనివాస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు



రాయికల్‌లో ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన మండల,పట్టణ బిఆర్ఎస్ కార్యకర్తలు

## కంటి వెలుగు
# వైద్య సిబ్బందికి సన్మానం

**రాయికల్ మార్చి11( ప్రజా మంటలు) :** మండలంలోని అల్లిపూర్ గ్రామంలో వైద్య సిబ్బంది , గత కొన్ని రోజుల నుండి గ్రామ ప్రజలకు



ఉచితంగా పరీక్షలు చేసి కంటి అద్దాలు పంపిణీ చేశారు. వీరు చేసిన సేవలను గుర్తించి, గ్రామ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి సిబ్బందిని శాలువల తో సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రచమడుగు సాగర్ రావు , సెక్రెటరీ అక్బర్, కారోబార్ రాజేందర్, డాక్టర్ నరేంద్ర,, శ్రీనివాస్,అప్టోమెట్రిస్ట్ ,సునీత,, ఉమ,సిస్టర్స్ పుష్ప లత,జ్యోతి,సంగీత, ఆశలు రజిత,పోతు సుజాత,కట్ట సుజాత,కవిత, లక్ష్మీ లు పాల్గొన్నారు.

## శోభ కృత్ నామ సంవత్సర
# త్రైత సిద్ధాంత కాలమనికల ఆవిష్కరణ

**ఎల్కతుర్తి మార్చి 11 (ప్రజా మంటలు) :** ఎల్కతుర్తి మండలంలోని త్రిమత ఏకైక గురువు , ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి , శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రభోదనంద యోగీశ్వర్ల దివ్య ఆశీసులతో హనుమకొండ జిల్లా, ఎల్క తుర్తి మండల పోలీస్ స్టేషన్ లో త్రైత సిద్ధాంత తెలుగు



యుగాది క్యాలెండర్ –(త్రైత శకం–45) లను ఎల్కతుర్తి పోలీస్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సబ్ ఇన్స్పెక్టర్ పరమేష్ కు ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని సిబ్బంది అందరికీ కేలండర్ లను వితరణ చేసారు. క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం లో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షుడు, సభ్యులు సదా నిరంజన్ సిద్ధాంతి , రాణి, శివనారాయణ్ సింగ్, రేవతీ, సుమన్, కల్యాణి, వెంకట్, కల్పన, లింగమూర్తి, కవ్యా, లక్ష్మి, కీర్తన్, సాకేత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## ఇబ్రాహీం పట్నంలో
# బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

**ఇబ్రహీంపట్నం మార్చి 11( ప్రజా మంటలు) :** ఎమ్మెల్సీ కవిత పై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్య లను నిరసిస్తూ, మండల కేంద్రంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో



బి ఆర్ ఎస్ నాయకులు జాజాల జగన్ రావు, నేమూరి సత్యనారాయణ ,జె డి సుమన్,వెలుముల సుగునకర్ రావు, ఉప సర్పంచ్ కే రామ్ రెడ్డి, ఉప సర్పంచు నల్ల తిరుపతిరెడ్డి, దొంతుల తుకారాం, సున్నం సత్యం, తలారి ఆనంద్, కలేడ గంగాధర్, విక్రం రెడ్డి,దేసెట్ట జీవన్, రాజిరెడ్డి, చల్ల దేవదాస్ ,సత్పడిపురుషోత్తం ,నడపల భూమన్న, సుద్దాల చరణ్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ పట్టణంలోని 27 వార్డులోని పాత బీట్ బజార్లో శ్రీరామ నవరాత్రి ఉత్సవము సందర్భంగా, ప్రసాద్ శర్మ నిర్వహించిన ధ్వజస్తంభము (గుంజ) నాటే కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త పజ్జూరి గోపయ్య కమిటీ సభ్యులు అధ్యక్షులు పోకల వేణు సభ్యులు ఐత శ్రీకాంత్ సోమ హనుమంతరావు బచ్చు అశోక్ నందు బజాజ్ బుస్సా పాండు చందా శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అవినీతిపై దండిమార్చ్ తరహా ఉద్యమం!

దండి మార్చ్ ఉద్యమానికి 93 ఏళ్లు గడిచాయి. బ్రిటిషర్లను వణికించడంలో ఈ ఉద్యమం ఎంతో ప్రాచుర్యం పొందింది. ఇప్పుడు దేశంలో అవినీతిని పెకిలించేందుకు ప్రజలు కూడా దండిలాంటి ఉద్యమాన్ని మళ్లీ చేయాల్సిందే. అన్ని రాజకీయ పార్టీలు అవినీతిలో కూరుకుని పోయాయి. ఫలానా పార్టీ నిజాయితీగా ఉందని చెప్పడానికి లేకుండా పోయింది. దండి మార్చ్ మన స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికే ఆదర్శం గా నిలిచిందని అనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాంటి సందేశాన్ని అవినీతి వ్యతిరేక పోరాటంలో ఉపయోగించాలి. అప్పుడే మన దేశంలో అవినీతి రాజకీయాలను తుదముట్టించగలం. గాంధీజీ పూర్తిగా అహింసా పద్దతుల్లో బ్రిటిష్ వారిని గడగడలాడించడంలో దండి ఉప్పు సత్యాగ్రహం కీలక ఘట్టంగా చూడాలి. స్వతంత్ర చరిత్రను మహాత్ముని ముందు... తర్వాతగా చూడాలి. ఆయనకంటే ముందు కూడా స్వతంత్ర్య చరిత్ర ఉంది. ఎందరో పోరాటం లోకి దిగారు. ఎందరో తమ అసువులను బాసారు. బ్రిటిషర్లకు ఎదురొడ్డి పోరాడారు. లోకమాన్య బాలగంగాధర్ తిలక్ పూర్ణ స్వరాజ్యం పిలుపును మరిచిపోలేము. మంగళ్ పాండే, తాంతియా థోపే, రాణీ లక్ష్మీభాయ్, చంద్రశేఖర్ ఆజాద్, భగత్ సింగ్, పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, అంబేద్కర్ లాంటి వారు మనకు ప్రేరణగా నిలిచారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నెరవేర్చేందుకు యువత, విద్యావంతులు బాధ్యత తీసుకోవాలి. అయితే గాంధీ తర్వాత అద్భుత ఘట్టాలు ఆవిష్కృతం అయ్యాయి. చాలా సందర్భాల్లో సంశయాలు ఉండేవి. చాలా మందిలో అనుమానాలు నెలకొన్నాయి. అయినా అహింశాయుత మైన పంథాలో ప్రజలు ఉద్యమించాల న్నదే గాంధీ అభిలాష. కొంతమంది ఉద్రేకపరులను ఇది నిరాశ పరిచింది. అయితే గాందీజీ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. గాంధీజీ చేపట్టిన అహింసాయుత మార్గంలోనే దేశానికి స్వాతంత్య్రం వచ్చింది. 1930 ప్రాంతంలో మార్చ్ 12న దండి అనే గ్రామంలో ఉప్పు సత్యాగ్రహం ప్రారంభించారు. ఇదే కీలకమలుపుగా మారింది. గాంధీ స్ఫూర్తితోనే ప్రపంచంలో అనేక దేశాలు స్వాతంత్ర్యం పొందాయి. ఆనాడు గాంధీజీ అద్భుతమైన ఉద్యమ వ్యూహ రచన చేశారు. ఆ తరవాత దండి అద్భుత పోరాటంగా పరిణమించింది. ఉప్పుతో కూడా బ్రిటిషర్లను గడగడలాడించిన ఘనత గాంధీజిది. స్వాతంత్ర్య భారత్ 75వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా.. దేశవ్యాప్తంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దండి మార్చ్ స్ఫూర్తి తోనే అమృతోత్సవాలను ప్రారంభించారు. ఈ క్రమంలో స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని హితవచనాలు పలికారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 ఏండ్లు అవుతున్న నేపథ్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలను నిర్వహించిన ప్రభుత్వాలు..ప్రజల ఆకాంక్షలను మాత్రం పట్టించుకోవడం లేదు. గాంధీజి కలలు కన్న గ్రామ స్వరాజ్యం సిద్ధించేలా కృషి చేయడం లేదు. నిజానికి దండి ఉద్యమం తరవాతనే స్వాతంత్ర్య ఉద్యమం ఉధృతంగా సాగింది. బ్రిటీష్ వారు తెచ్చిన ఉప్పు చట్టం దేశ ప్రజలకు ప్రమాదకరంగా మారిందని గాంధీ గ్రహించారు. దీంతో గాంధీ 1930, మార్చి 12న ఉప్పు సత్యాగ్రహాన్ని ప్రారంభించారు. ఉప్పు చట్టానికి వ్యతిరేకంగా దండి వరకు గాంధీ పాదయాత్ర చేశారు. ఉప్పు చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని గాంధీ డిమాండ్ చేశారు. దండి యాత్రలో ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు. అరేబియా సముద్రం తీరాన పిడికెడు ఉప్పు చేతబట్టి.. మహాత్మాగాంధీ సింహంలా గర్జించారు. గాంధీ చేపట్టిన దండి యాత్రలో హైదరాబాద్ ముద్దుబిడ్డ సరోజినీ నాయుడు కూడా పాల్గొన్నారు. దండి యాత్ర స్వాతంత్ర్య సంగ్రామంలో అద్భుత ఘట్టమని చరిత్రకారులు నేటికీ పేర్కొంటారు. స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను నేటి తరానికి తెలియజేయా ల్సిన అవసరం ఉంది. అహింసా పద్ధతిలో శాంతి యుతంగా గాంధీ ఉప్పు సత్యాగ్రహం చేపట్టారు. ఆ పద్ధతి లోనే శాంతియుతంగా విజయం సాధించారు. స్వాతంత్ర్యోద్య కాలంలో గాంధీ చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం కీలకమైనదనే చెప్పాలి. దండి మార్చ్‌తో ఉద్యమ స్వరూపమే మారింది. ఇప్పుడు రాజకీయ అవినీతిపై దండి ఉద్యమంలా ఉద్యమించాలి. ప్రజలే దీనికి నాయకత్వం వహించారు. అవినీతి వ్యతిరేక పోరాటం చేపట్టిన అన్నా హజారే ఉద్యమాన్ని హైజాక్ చేసి అధికారంలోకి వచ్చిన ఆప్ నేత కేజ్రీవాల్ పరివారం మొత్తం అవినీతిలో కూరుకుపోయింది. అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఆయనపై ప్రజలు పెట్టుకున్న ఆశలు వమ్ము అయ్యాయి. అన్నా హజారే ఉద్యమ స్ఫూర్తిని తన స్వప్రయోజనాలకు వాడుకున్నారు. చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందంగా ఆప్ పరిస్థితి తయారయ్యింది.




ఇప్పటికే ఇద్దరు మంత్రులు జైలుకు వెళ్లారు. దేశంలో అవినీతి అన్నది ఇప్పుడు రాజకీయాలతో పెనవేసుకుని పోయింది. బిఆర్ఎస్, వైసిపి, ఆప్, తృణమూల్, బిజెపిలు కూడా ఒకే తానుముక్కలని రుజువు చేసుకున్నాయి. ఈ క్రమంలో అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని ముందుకు నడిపించేందుకు ప్రజలు ఉద్యుక్తులు కావాలి. ఎవరికి వారు ప్రతిన పూనాలి. ప్రజలు ముందుగా రాజకీయ నాయకుల ఉచ్చునుంచి బయటపడాలి. తాయిలాలకు లొంగరాదు. అలాగే ఓటుకు డబ్బులు తీసుకునే లంచగొండులు కారాదు. మన ఓటును మనమే నిర్ణయించుకుని వేసుకునేలా ప్రతిన తీసుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యం ముందుకు సాగగలదు. ప్రజల నుంచే ఉద్యమం రావాలి. ప్రజలే అవినీతి వ్యతిరేక ఉద్యమానికి నాయకత్వం వహించాలి. అన్నా హజారా లాంటి వారు పుట్టుకుని వస్తారు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## రామసక్కని సర్కార్ బడి

"అవ్వ నన్ను కొట్టకే నేను బస్సు ఎక్కి ప్రైవేటు స్కూల్ కి పోనే అంటూ" నరేష్ ఏడుస్తున్నాడు.

ఎందుకు పోవురా వేలకు వేలు ఫీజులు కట్టి ప్రైవేట్ బడికి పంపిస్తే పోను అంటున్నావ్.

నువ్వు గొప్పోడివి కావాలని , కూలి పనిచేసి నిన్ను చదివిస్తున్నాం ,ఏమైందిరా నీకు? అంటూ అవ్వ ఒకటే తిరిగ అంటున్నది.

అవ్వ నేను ప్రైవేట్ బడికి పోను అంటున్నాను. కానీ మన ఊర్లో ఉన్న



సర్కారు బడికి పోతనే అవ్వ అంటూ గట్టిగా అరిచాడు.

అవ్వ కొడుకులు ఈ విధంగా రోడ్డుమీద వాదులాడుకుంటే, అటువైపుగా వెళ్తున్న గ్రామ సర్పంచ్ కమలాకర్ రావు వారి వద్దకు వచ్చి, ఏమైందమ్మా? నీ కొడుకు ఉన్న మాటనే చెప్పిండు. వాడు ప్రైవేట్ బడికి ఎందుకు పోను అంటున్నాడు నీకు తెలుసా? నాకేం తెల్వదయ్యా అన్నది నరేష్ తల్లి.

మీ అందరికీ ఉన్న ఊర్లో బడిని వదిలిపెట్టి, పైసలు ఎక్కువై పోరగాళ్లను రోజు ఉదయం ఏడు గంటలకే బస్సు ఎక్కిచ్చి పంపిస్తారు. కానీ వాడు ఏం తింటున్నాడు, ఏం చదువుతున్నాడు, రాస్తున్నాడు అనేది మీకు అక్కరకి రాకుండా అయ్యింది. అందుకే వాడు వెళ్ళనని మొండిపట్టు వడుతున్నడనీ గ్రామ సర్పంచ్ అన్నాడు.

సర్పంచ్ కమలాకర్ రావు ప్రేమగా, వారి నరేష్ ఇటు రా బిడ్డ , ఇప్పుడు నువ్వు చెప్పు ఎందుకు పొనంటున్నవ్ అనగానే, అయ్యా మన ఊర్లో చదువుకునే నా తోటి స్నేహితులు ప్రతిరోజు 9 గంటలకు వెళ్లి ఒక గంట సేపు చక్కగా రకరకాల ఆటలు ఆడుకుంటున్నారు. అంతేకాకుండా పగటిపూట వేడి వేడి మధ్యాహ్నం భోజనం, వారానికి మూడు కోడిగుడ్లు, ఉచితంగా పుస్తకాలు, రెండు జతల బట్టలు కూడా ఇస్తున్నారట .అంతేకాకుండా రోజు ఖాళీ సమయంలో ఆడుకోవడానికి విశాలమైన మైదానం ఉంది. రకరకాల ఆట వస్తువులు ఉన్నాయని చెప్పారు. అది వినగానే నాకు కూడా సర్కార్ బడికి పోవాలనిపించింది అని నరేశ్ అన్నాడు.

ఇంకా, కానీ ప్రైవేట్ స్కూల్లో ఇవన్నీ లేవు అక్కడ విగ్రహాలు లాగా మేము ఉదయం నుండి సాయంత్రం వరకు కూర్చోవాల్సిందే. ఆటపాటలు లేకుండా పోయాయి. అసలు క్రీడామైదానమే లేదు. అందుకే నేను వెళ్ళను అంటున్న అని చెప్పగానే, సర్పంచ్ చూడమ్మా నీ కొడుకు చెప్పింది విన్నావు కదా. ఇకనైనా వాడి భవిష్యత్తు బాగుపడడానికి ఊర్లో ఉన్న సర్కారు బడిలోకి రేపటి నుండి పంపించు. నేను ప్రధానోపాధ్యాయులు గారితో మాట్లాడతానని చెప్పాడు.

ఆ మాటలతో ఆమె సంతోషించి, ఇన్ని రోజులు నాకు తెలువకపోయే సారు, తెలిస్తే నేను ఊరు బడికే పంపేదాన్ని. బిడ్డ నరేష్ రేపటి నుండి నువ్వు సర్కార్ బడికి వెళ్ళమని చెప్పగానే నరేష్ ఎగిరి గంతులు వేశాడు.

నీతి: పిల్లల్ని సర్కార్ బడికి పంపిద్దాం..
సక్కటి చదువులు చదువుపిద్దాం.

-యాడవరం చంద్రకాంత్ గౌడ్
సిద్దిపేట, 9441762105

## నిజాం వ్యతిరేక పోరాటయోధుడు మందుముల

### మార్చి 12...మందుముల నరసింగరావు వర్ధంతి

మందుముల నరసింగరావు (మార్చి 17, 1896 – మార్చి 12, 1976) నిజాం విమోచన పోరాట యోధుడు, రాజకీయ నాయకుడు, పత్రికా రచయిత, న్యాయవాది, ఆంధ్ర జనసంఘ స్థాపకులు, సంఘ



సంస్కర్త, పాలమూరు జిల్లాకు చెందిన సమరయోధుడు మందుముల నరసింగరావు మార్చి 17, 1896 న ప్రస్తుత రంగారెడ్డి జిల్లా చేవెళ్ళలో జన్మించారు. తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన నరసింగరావు న్యాయ శాస్త్రంలో పట్టభద్రులు అయినారు. పర్షియన్ భాషలో కూడా అయన గొప్ప పండితులు, పత్రికా రచయితగా పేరు పొందారు. 1921లో ఆంధ్ర జనసంఘాన్ని స్థాపించిన వారిలో ఒకడు. 1927లో న్యాయవాద వృత్తికి స్వస్తి చెప్పి పత్రికారచన, రాజకియాలు చేపట్టారు. 1927లో రయ్యత్ అనే ఉర్దూ వార్తాపత్రిక స్థాపించి సంపాదక బాధ్యతలు చేపట్టారు.

మందుముల, సమర రంగంలో కూడా కీలకపాత్ర వహించి 1937లో ఇందూరు (నిజామాబాదు)లో జరిగిన 6వ ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించారు. 1938–42 కాలంలో నిజాం లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఉన్నారు. 1947లో జాయిన్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్టు అయ్యారు. బాల్య వివాహాల రద్దుకు, వితంతు వివాహాలకు బాగా కృషి చేశారు. 1952లో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున హైదరాబాదు శాసనసభకు ఎన్నికయ్యారు. 1957–62 కాలంలో రాష్ట్ర మంత్రివర్గంలో పని చేశారు. నిజాం కాలంలోని దుష్పరిపాలనను వర్ణిస్తూ "50 సంవత్సరాల హైదరాబాదు" గ్రంథాన్ని స్వీయజీవిత చరిత్రగా రచించారు.

మందుముల నరసింగరావు...టేకుమాల రంగారావు, మాడపాటి హనుమంత రావు, మిట్ట లక్ష్మీనరసయ్య, ఆదిరాజు వీరభద్రరావు, నడింపల్లి జానకి రామయ్య, బూర్గుల రామకృష్ణా రావు, బోయినపల్లి వెంకట రామారావు, కొమ్మవరపు సుబ్బారావు బూర్గుల నరసింహా రావు, డాక్టర్ పందింటి రామస్వామి నాయుడు తదితరులతో కలిసి 'ఆంధ్ర జనసంఘం'ను స్థాపించారు.

హైదరాబాద్ సంస్థాన ఆధునిక చరిత్రలో రావి నారాయణరెడ్డి, ముఖ్దూం మొహియుద్దీన్ వంటివారు అతివాద వర్గం ప్రతినిధులు కాగా, బూర్గుల రామ కృష్ణారావు, మందుముల నరసింగ రావు, మాడపాటి హనుమంత రావు, మాదిరాజు రామకోటీశ్వర రావుతదితరులు మితవాదులు.

భువనగిరిలో జరిగిన ఆంధ్రమహా సభలకు వివిధ గ్రామాల నుండి ఎడ్ల బండ్లపై వచ్చిన వారు... రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామ చంద్రారెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, మందుముల నరసింగరావు, బూర్గుల రామకృష్ణరావు లాంటి ప్రముఖులను ఎడ్ల బండ్ల మీద ఊరేగించారు. ఆయన బాల్య వివాహాల రద్దుకు, వితంతు వివాహాలకు బాగా కృషిచేశారు. 1952లో కల్వకుర్తి నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున హైదరాబాదు శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957–62 కాలంలో రాష్ట్ర మంత్రివర్గంలో పనిచేశాడు.


నిజాం కాలంలోని దుష్పరిపాలనను వర్ణిస్తూ "50 సంవత్సరాల హైదరాబాదు" గ్రంథాన్ని స్వీయజీవిత చరిత్రగా రచించాడు. యాభై ఏళ్ల హైదరాబాదు నగర సమగ్రచరిత్ర ఈ గ్రంథం. హైదరాబాదు రాజకీయ సామాజిక జీవనంలో ప్రధానపాత్ర పోషించి, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ప్రజాస్వామ్య ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన మందుముల నరసింగరావు కలం నుండి వెలువడిన రచన. ప్రత్యక్ష సాక్షిగా ఆయన కథనం. మందుముల నరసింగరావు కూతురు అనంతలక్ష్మిని బూర్గుల రామకృష్ణా రావు రెండో వివాహం చేసుకున్నారు. సమర యోధుడిగా పేరు పొందిన మందుముల రామచంద్రా రావు ఆయన సోదరుడు. మార్చి 12, 1976న మందుముల మరణించారు



-ఆర్కె సంగనభట్ల
9440595494

## గుడుల రక్షణకు అసీస్ హామీ..

ఆస్ట్రేలియాలో ఇటీవల హిందూ ఆలయాలపై దాడు లు తీవ్ర తరం కావడం పట్ల మన దేశం తీవ్ర నిరసననూ, ఆగ్రహాన్నీ తెలియజేసింది.మన దేశంలో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ ఆల్బెనీస్‌కి రాష్ట్రపతి భవన్ లో స్వాగతం చెబుతూ, దశాబ్దాలుగా రెండు దేశాల మధ్య ఉన్న సత్సంబంధాలను ఇలాంటి ఘటనలు దెబ్బ తీస్తున్నాయని మోడీ అన్నారు. మత సహనానికీ, మత పరమైన సామరస్యానికి అనాదిగా భారత్ పేరొందింద నీ, ఈ మధ్యకాలంలో ఆస్ట్రేలియాలో భారత్ వ్యతిరేక ధోరణులు పెరుగుతున్నాయనీ, ఇందుకు ఖలిస్తాన్ వాదులు కారణమన్న



సమాచారం అందిందని ప్రధాని అన్నారు. అహ్మదాబాద్, ముంబాయి పర్యటనలను ముగించుకుని ఆల్బెనీస్ ఢిల్లి చేరుకున్నారు. భారత్, ఆస్ట్రేలియా క్రికెట్ మ్యాచ్‌ని అహ్మదాబాద్‌లో మోడీతో కలిసి ఆయన వీక్షించారు. ఇరుదేశాల జట్ల మధ్య జరిగిన నాల్గో టెస్ట్‌కి ఆల్బెనీస్, మోడీలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. క్రీడారంగంలో భారత్, ఆస్ట్రేలియాల మధ్య పెరుగుతున్న ఆత్మీయత, స్నేహ సంబంధాల పట్ల ఇరువురు ప్రధానులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదే రీతిలో ఆస్ట్రేలియాలో ఇటీవల భారత మందిరాలు, గుళ్ళు, గోపురాలపై పెరుగుతున్న దాడులను గురించి వారు సీరియస్‌గా చర్చించారు.

ఖలిస్తాన్ వాదులు గతంలో కెనడాలో మాత్రమే భారత మందిరాలపై దాడు లు చేసేవారు. ఇప్పుడు ఆ దాడుల సంస్కృతి ఆస్ట్రేలియా కు వ్యాపించింది. దీనిపై ఆల్బెనీస్ స్పందిస్తూ తమ దేశం కూడా పరమత సహనానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంద ని చెప్పారు. ఈ దాడులకు పాల్పడుతున్న వారు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆల్బెనీస్ హామీ ఇచ్చారు. అలాగే, ఆస్ట్రేలియాలోని భారతీయుల భద్రతకు శ్రద్ధ తీసుకుంటామని ఆల్బెనీస్ హామీ ఇచ్చారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆస్ట్రేలియన్ కంపెనీ లు ఆసక్తి చూపుతున్నాయని కూడా అన్నారు.ఆల్బెనీస్ పర్యటన ఇరుదేశాలకూ ఆసక్తి కలిగించే పెక్కుఅంశాలపై ఒప్పందాలు కుదుర్చుకునేందుకు అవకాశాలు ఏర్పడ్డా యి. వచ్చే సెప్టెంబర్‌లో జరిగే జి–20 సదస్సుకు ఆల్బెనీస్ హాజరు కానున్నారు. ఆ సమయంలో కూడా పలు ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. ఆస్ట్రేలియా మన దేశంతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను చేసుకుంది.ఈ ఒప్పందాలు ఉభయతారకమైనవే. ఆస్ట్రేలియానుంచి మన దేశానికి దిగుమతులు పెరిగినట్టే, మన దేశం నుంచి ఆస్ట్రేలియాకు ఎగుమతులు పెరిగాయి. ఆస్ట్రేలి యాలో సిక్కులు 1830 నుంచి ఉంటున్నా, మత పరమైన విషయాల్లో జోక్యంచేసుకునేవారు కారు. భారత్‌లో స్వర్ణాలయంలో పోలీసులు ప్రవేశించిన తర్వాత అటు కెనడాలోనూ,ఇటుఆస్ట్రేలియాలోనూ ఖలిస్తాన్ వాదుల చలనం, సంచలనం పెరిగింది.సిక్కులు సాధారణంగా వ్యాపార వ్యవహారాల్లో పాల్గొంటూ ఇతరుల జోలికి వెళ్ళేవారు కారు. స్వర్ణాలయంలో జరిగిన ఘటనలతో సిక్కులు భారత్‌లోనే కాకుండా ఇతర దేశాల్లో తమ ఉనికి ని ప్రదర్శించుకోవడానికి, తమ మతాన్ని పరిరక్షించు కోవడానికి ప్రదర్శనలు జరపడం ప్రారంభించారు. చైనా విస్తరణ వాదాన్ని ఎదుర్కోవడానికి ఆస్ట్రేలియా మన దేశమూ,జపాన్, తదితర దేశాలతో కలిసి క్వాడ్‌ని ఏర్పాటు చేశాయి. క్వాడ్ ఏర్పడిన తర్వాత చైనాలో గుబు లు బయలు దేరింది.

మనదేశం రూపొందించిన ఐఎన్ ఎస్ విక్రాంత్ స్వదేశీ విమాన వాహక నౌకను ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బెనీస్ సందర్శించారు. ఈ నౌకను సందర్శిం చిన తొలి విదేశీ ప్రధాని ఆయనే. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం కింద భారత్ వివిధ అభివృద్ధి కార్యక్రమాల ను విజయవంతంగా పూర్తి చేస్తున్నందుకు ఆల్బెనీస్ హర్షాన్ని వ్యక్తం చేశారు. మన దేశం అంతర్జాతీయ వ్యవ హారాలో ఆచితూచి అడుగులేస్తున్న విధానాన్ని ఆల్బెనీ స్ ప్రశంసించారు.ముఖ్యంగా ఉక్రెయిన్‌పై రష్యా దాడి నేపథ్యంలో భారత్ అనుసరిస్తున్న విధానాన్ని ఆయన సమర్థించారు. చైనా కార్యకలాపా లు పెరుగుతున్న నేపథ్యంలో చైనా వల్ల ఎదురయ్యే ముప్పును ఎదుర్కోవ డానికి సమష్టిగా ఎదుర్కోవడానికి అనుసరించాల్సిన వ్యూహాన్ని గురించి కూడా ఇరువురు ప్రధానులు చర్చలు జరిపారు. అన్నింటికన్నా ఆస్ట్రేలియాలో మత సామర స్యాన్ని కాపాడటానికి ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బెనీస్ ఇచ్చిన హామీ చాలా ముఖ్యమైనది. ఆస్ట్రేలియాతో స్వేచ్ఛా వాణిజ్యం ఈ మధ్య కాలంలో బాగా పెరిగింది. ఇరుదేశాలకూ సమానమైన హోదా, సమానమైనగౌరవ ప్రపత్తుల ఆధారంగా వాణిజ్యాన్ని, సహకారాన్ని పెంపొందించుకునేందుకు ఒప్పందాలు కుదిరాయి. చైనా నుంచి ఎదురవుతున్నసవాళ్ల దృష్ట్యా ఆస్ట్రేలియా మనకు దగ్గరైంది. ఆస్ట్రేలియా నుంచి మన దేశానికి ఎగు మతులు 17.5బిలియన్ డాలర్లకు పెరుగగా, మన దేశం నుంచి ఆస్ట్రేలియాకిఎగుమతులు 10.5బిలియన్ డాలర్ల కు చేరుకుంది. ఆస్ట్రేలియాలో చదువుకుంటున్న విద్యార్థి నీ విద్యార్థుల కోసం మన దేశం ఏటా 4బిలియన్ డాలర్ల ను ఖర్చు చేస్తోంది.

## పెట్రో డాలరు పతనావస్థ!

ప్రపంచ ఆయిల్ వ్యాపారంపై అమెరికన్ డాలర్ పట్టు కోల్పోతున్న సూచనలు కనిపిస్తున్నాయి. పెట్రో డాలర్ కాంతి విహీనమయ్యే పరిస్థితి ఎంతో దూరం లేదనిపిస్తున్నది. అయితే దాని వల్ల డాలర్ బలహీన పడిపోయే ప్రమాదం తక్షణమే లేకపోయినప్పటికీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో డాలర్‌తో పాటు చైనా కరెన్సీ యువాన్ తదితర పలు దేశాల నాణేలకు ప్రాధాన్యం కలిగే అవకాశాలు లేకపోలేదు.వీలున్న ఇతర దేశాలతో రూపాయిల్లో సరకుల ఎగుమతి, దిగుమతులు జరపడానికి భారత దేశం ఇటీవల ప్రయత్నాలు మొదలు పెట్టిన సంగతి తెలిసిందే.

ఏడాది క్రితం ఉక్రెయిన్‌పై దాడికి దిగిన రష్యా మీద అమెరికా




విధించిన ఆంక్షల వల్లనూ, డాలర్లలోనే కాకుండా ఇతర కరెన్సీలలోనూ ఆయిల్ ఎగుమతులు చేపట్టాలని సౌదీ అరేబియా సంకల్పించడం వల్లనూ పెట్రోల్ వ్యాపారంపై డాలర్ ప్రభావం సన్నగిల్లవచ్చని నిపుణులు భావిస్తున్నారు. పెట్రోల్ వ్యాపారం గత కొన్ని దశాబ్దాలుగా కేవలం డాలర్ ద్వారానే జరుగుతున్న సంగతి తెలిసిందే. బంగారం నిల్వలను బట్టి డాలర్ విలువను నిర్ణయించే విధానానికి అమెరికా స్వస్తి చెప్పి లోటు బడ్జెట్‌ల అవసరానికి ఇష్టం వచ్చినట్లు డాలర్లు ముద్రించడం మొదలైన తర్వాత సౌదీ అరేబియా పెట్రోలుపై అది దృష్టి పెట్టింది. దానితో సౌదీ వద్ద అమెరికన్ డాలర్లు పోగుపడడం ప్రారంభమైంది.

సౌదీ ఆయిల్‌ను కొనుగోలు చేయడానికి, అందుకు ప్రతిగా దానికి సైనిక సాయం అందించి ఆయుధాలు విక్రయించడానికి అమెరికా దానితో ఒప్పందం కుదుర్చుకొన్నది. అతిపెద్ద ఆయిల్ ఎగుమతి దేశమైనందున ఒపెక్ (ఆయిల్ ఎగుమతి దేశాల సంస్థ)పై సౌదీ పెత్తనం స్థిరపడింది. దీనితో ప్రపంచ వ్యాప్తంగా దేశ దేశాల ఆయిల్ కొనుగోళ్ళు డాలర్లలోనే జరగడం మొదలైంది. అది పెట్రో డాలర్ వ్యవస్థకు దారి తీసింది. రష్యాతో ఎటువంటి ఆర్థిక సంబంధాలు పెట్టుకోరాదని అమెరికా ఆంక్షలు విధించడంతో పెట్రో డాలర్ మీద గట్టి దెబ్బ పడింది. రష్యాపై తీవ్రమైన ఆంక్షల్లో భాగంగా మాస్కో నుంచి ఆయిల్ దిగుమతికి అమెరికా, యూరపు దేశాలు స్వస్తి చెప్పిన తర్వాత పరిస్థితిలో పూర్తి మార్పు వచ్చింది. అత్యధికంగా ఆయిల్ దిగుమతి చేసుకొంటున్న ఇండియా సుళువైన షరతుల మీద రష్యా నుంచి భారీగా ఆయిల్‌ను కొనుగోలు చేస్తున్నది. రష్యా నుంచి ఆయిల్‌ను దిగుమతి చేసుకోవలసి వస్తే అతి తక్కువ ధరకు మాత్రమే చేసుకోవాలని అమెరికా, యూరపు ఒక పరిమితిని విధించుకొన్నాయి. రష్యాను ఆర్థికంగా దెబ్బ తీయడానికి దానినొక మార్గం చేసుకొన్నాయి.

దీనితో వాటికి సరఫరాలను నిలిపివేసి ఇండియాకు వీలైనంత ఎక్కువగా ఆయిల్‌ను అమ్మడం రష్యా ప్రారంభించింది. ఇండియా ఈ కొనుగోలును అమెరికన్ డాలర్లలో కాకుండా యుఎఇ (యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్) కరెన్సీ దిర్హామ్ లో కొంత మేరకు, ఎక్కువగా రష్యన్ రూబుళలో జరపడం మొదలుపెట్టింది. ఆ మేరకు పెట్రో డాలర్ అవసరం తొలగింది. ఇలా గత మూడు మాసాల్లో ఇండియా ఇతర కరెన్సీల్లో రష్యా నుంచి కొనుగోలు చేసిన ఆయిల్ విలువ కొన్ని వందల మిలియన్ డాలర్లు వుంటుందని వార్తలు చెబుతున్నాయి. ఒకప్పుడు డాలర్‌లో తప్ప వేరే కరెన్సీల్లో రష్యా నుంచి గాని, సౌదీ నుంచి గానీ ఇంకే ఒపెక్ దేశం నుంచి గాని పెట్రోల్ కొనడం సాధ్యం అయ్యేది కాదు. అటువంటిది ఇప్పుడు డాలరేతర కరెన్సీల్లో విశేషంగా పెట్రోల్ కొంటున్నారు. ఇది సాధారణమైన మార్పు కాదు.

ఏడాదికి 100 బిలియన్ డాలర్ల వాణిజ్య ఒప్పందాన్ని టర్కీతో రష్యా కుదుర్చుకొన్నది. ఇందులో భాగంగా రష్యా నుంచి దిగుమతి చేసుకొనే గ్యాస్‌కు రూబుళ్ళలో చెల్లించాలని నిర్ణయం తీసుకొన్నారు. అలాగే తమ దేశానికి వచ్చే రష్యన్ విహార యాత్రికులు రూబుళ్ళలో చెల్లించడానికి టర్కీ అవకాశం కల్పించింది. ఇదంతా విదేశీ మారక కరెన్సీగా డాలర్ పతనాన్నే సూచిస్తున్నది. ప్రపంచ విదేశీ మారక నిల్వల్లో డాలర్ వాటా 2021 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో 59% కంటే తక్కువకి పడిపోడం గమనార్హం. అమెరికా తన దారికి రాని దేశాలపై కక్షతో అమలు చేస్తున్న ఆంక్షల వల్ల ప్రపంచ జనాభాలో నాలుగో వంతు మంది నానా బాధలు పడుతున్నారు. దీనితో ఆయా దేశాలు డాలరుకు దూరమయ్యాయి.

# ఈడీ కార్యాలయం ముందు బిఆర్ఎస్ ఆందోళన

**మోడీ, బండిలకు వ్యతిరేకంగా నినాదాలు**

**వివిధ పోలీస్ స్టేషన్లలో బండిపై కేసులు నమోదు**

**సిద్దిపేటలోనూ బిఆర్ఎస్ ఆందోళన**

**హైదరాబాద్,మార్చి11 (ప్రజామంటలు):** బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద భారత్ రాష్ట్ర సమితి శ్రేణులు ఆందోళనకు దిగాయి. ఆ పార్టీ నాయకుడు ఆశిష్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యాలయం ముందు బైఠాయించిన శ్రేణులు ప్రధాని మోడీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ ఇతర నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదని, తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పకపోతే బిజెపి రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అలాగే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ హైదరాబాద్‌లోని వివిధ పోలీస్ స్టేషన్లలో బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. బంజారాహిల్స్, పంజాగుట్ట, ఎస్సార్‌నగర్, ముషీరాబాద్, వనస్థలిపురం, కూకట్‌పల్లి ఠాణాలతో పాటు పలు పోలీస్ స్టేషన్లలో బండి సంజయ్ పై ఒకే తరహా ఫిర్యాదులు రావడంతో పోలీసులు న్యాయ సలహా తీసుకుంటున్నారు. మరోవైపు బండి సంజయ్‌పై బీఆర్ఎస్ కార్పొరేటర్ మన్నె కవితా రెడ్డి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఈ మేరకు పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఒక్క బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లోనే కాదు.. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా బండి సంజయ్‌పై బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు ఆయా పోలీసు స్టేషన్‌లలో ఫిర్యాదు చేస్తున్నారు. ఇప్పటికే పలు పోలీసు స్టేషన్లలో ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు దిగిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కవితతో పాటు తెలంగాణ ఆడబిడ్డలందరికీ తక్షణమే బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేసారు. నోరు అదుపులో ఉంచుకోక పోతే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.



ఓ పార్టీ అధ్యక్షుడి హోదాలో ఉండి ఇలా మాట్లాడటం సరికాదన్నారు. బండి సంజయ్ నిజస్వరూపం ఏమిటో మహిళా ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యలతో తేటతెల్లమైందని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. మహిళలను కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. చట్టాన్ని గౌరవించి ఈడీ ముందు విచారణకు హాజరైన కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బండి సంజయ్, బిజెపి నాయకులు మానుకోవాలన్నారు. ఎమ్మెల్సీ కవిత ఆత్మ అభిమానాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడిన బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేటలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు..

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కమాన్ వద్ద బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.బిజెపి పార్టీకి, బండి సంజయ్‌కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, పాల సాయిరామ్ లతో కలిసి రాజనర్సు మాట్లాడారు. ఒక మహిళ ఎమ్మెల్సీ అని చూడకుండా ఇష్ట రీతిగా మాట్లాడిన బండి సంజయ్‌పై చర్య తీసుకోవాలన్నారు.

# తాటికొండ కాదు..రాసలీల రాజయ్య

**మాజీ మంత్రి విజయరామారావు విమర్శ**

**సర్పంచ్ నవ్యకు పరామర్శ**

**జనగామ,మార్చి11 (ప్రజామంటలు):** వేధింపులకు గురైన జానకీపురం సర్పంచ్ కుర్సపల్లి నవ్యను మాజీ మంత్రి, బీజేపీ నేత డా. గుండె విజయరామారావు, బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ పరామర్శించారు. శనివారం సర్పంచ్ నవ్య ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే వేధింపులపై అడిగి తెలుసుకున్నారు. బాధితురాలికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి గుండె విజయరామారావు.. ఆయన తాటికొండ రాజయ్య కాదు.. రాసలీలల రాజయ్య అని ఆరోపించారు. ఒక జానకీపురం సంఘటనే కాదు ఇంతకు ముందూ ఈయన రాసలీలలు అందరికి తెలుసులని వ్యాఖ్యానించారు. ఈ చర్య ఎవరో కల్పితం చేసింది కాదని చెప్పారాయన. జానకీపురం సర్పంచ్ ఆర్థికంగా లేకున్నా శాసన సభ్యున్ని ఎదిరించింది అంటే తను ఎంతగా కృంగి పోయిందో అర్థమవుతుందన్నారు. ఒక శాసనసభ్యుడు ఇలా చేయడం అనైతికం..పార్టీకి అతీతంగా సర్పంచ్ నవ్యకు అండగా ఉంటామని తెలిపారు. రాజకీయాలలో నీతి న్యాయాలతో మెలగాలని హితవు పలికారు. ఎమ్మెల్యే కాకముందు డాక్టర్ గా ఉన్నప్పుడు ఒక మహిళను లోబర్చుకుని జైల్ కు పోయివచ్చిన చరిత్ర రాజయ్యకు ఉందని మండిపడ్డారు. ఎమ్మెల్యే వేధింపులు చెప్పుకోవడానికి సిగ్గుచేటని రావు పద్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల వేధింపులపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారామె. మహిళలపై వేధింపులు చేస్తున్న రాజయ్య కే పదేపదే టిక్కెట్ ఇచ్చి గెలిపిస్తుండని ఆరోపించారు. కూతురు కాపాడేందుకు పాటుపడే సీఎం పార్టీలో ఉన్న మహిళల గురించి ఎందుకు పట్టించుకోవడంలేదని నిలదీశారు. కేసీఆర్ కూతురే కాకుండా మిగతా మహిళలను కూడా పట్టించుకోవాలని హితవు పలికారు. తక్ష ణమే ఈ సంఘటనపై చర్యలు తీసుకోవాలని కేసీఆర్ ను కోరుతున్నా మన్నారు.

# విమానం కలను నెరవేర్చుకున్న గంగవ్వ

**తాజాగా సోషల్ మీడియాలో వీడియో వైరల్**

**హైదరాబాద్,మార్చి11(ప్రజామంటలు):** తెలంగాణలోని ఓ మారుమూల గ్రామానికి చెందిన గంగవ్వ సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి.. యూట్యూబ్ లో తన వీడియోల ద్వారా కామెడీని అందిస్తూ ఎంతో పాపులారిటీని సొంతం చేసుకున్నారు. మై విలేజ్ షో అనే యూట్యూబ్ ఛానెల్ ద్వారా ప్రారంభమైన ఆమె ప్రయాణం.. ఈ రోజు సొంతంగా ఓ యూట్యూబ్ ఛానెల్ నే పెట్టుకునే స్థితికి చేరుకుంది. అంతే కాదు బిగ్ బాస్ తెలుగు సీజన్ 5లోనూ గంగవ్వ పాల్గొన్నారు. కొన్ని సినిమాల్లోనూ నటించి, మంచి పేరు తెచ్చుకున్నారు.

అలా ఓ చిన్న యూట్యూబ్ ఛానెల్ ద్వారా ఆడియెన్స్ కు పరిచయమైన గంగవ్వ.. తాజాగా మరో గ్రేట్ ఎక్స్ పీరియన్స్‌ను చూశారు. విమానం అంటే కేవలం నేలపై ఉండి చూసి తరించడమే గొప్పగా భావించే ఆమె.. తాజాగా మొదటిసారి విమానం ఎక్కి తన కలను నెరవేర్చుకున్నారు. ఈ ఏడాది జరిగిన శివరాత్రి ఉత్సవాల కోసం ఆమె కోయంబత్తూరుకు వెళ్లారు. అప్పటి వీడియోనే తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేశారు. గంగవ్వ ఫస్ట్ టైం విమానం ఎక్కిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ఆమె ఎలా ఫీలయ్యింది.. విమానం ఎక్కడం ఎలా అనిపించిందన్న విషయాలను కూడా ఈ వీడియో ద్వారా షేర్ చేశారు. తెలంగాణ భాష, యాసలో మాట్లాడుతూ.. విమానం ఎక్కింది మొదలు.. సీటు బెల్టు పెట్టుకోవడం.. ఫ్లైట్ టేకాఫ్ అయ్యేటపుడు.. ఆమె ఎలా రియాక్టయ్యారో ఈ వీడియోలో చక్కగా చూపించారు. టేకాఫ్ సమయంలో తాను భయపడ్డానని, సీటు బెల్ట్ తీయడానికి ప్రయత్నించానని వీడియోలో చెప్పడం అందర్నీ ఆకట్టుకుంటుంది. ఈ వీడియోకు ఇప్పటివరకు ఆరు మిలియన్లకు పైగా వ్యూస్, ఐదు లక్షలకు పైగా లైక్ లు రాగా.. దీనిపై నెటిజన్లు పలురకాలుగా స్పందిస్తున్నారు.





# టీచర్ ఎమ్మెల్సీల ఇంటర్నల్ ప్రచారంపై ఫోకస్

**13న ఎన్నిక..16న ఫలితాలు**

**హైదరాబాద్,మార్చి11:** మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ సెగ్మెంట్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం శనివారం ముగియనుండడంతో ఉదయం నుంచి హోరాహోరీ ప్రచారం చేపట్టారు. వారం రోజులుగా హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో జరుగుతున్న టీచర్ల ఆత్మీయ సమ్మేళనాలు శుక్రవారంతో ముగిశాయి. ఇక అభ్యర్థులంతా ఇంటర్నల్ ప్రచారంపై ఫోకస్ పెట్టారు. పోలింగ్‌కు రెండ్రోజులే గడువు ఉండటంతో అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. ఈ నెల 29తో టీచర్ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి పదవీ కాలం ముగియనుండటంతో ఎన్నికల కమిషన్ గత నెల16న నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. ఈ నెల13న పోలింగ్, 16న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెలువడనున్నాయి. కాగా, సెగ్మెంట్ పరిధిలో 29,720 మంది ఓటర్లుండగా వీరిలో 14,246 మంది మహిళలు,15,472 మంది పురుషులు, ఇతరులు మరో ఇద్దరున్నారు. ఎన్నికల బరిలో 21 మంది ఉండగా, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అధికారికంగా అభ్యర్థులను ప్రకటించాయి. బీజేపీ అభ్యర్థిగా ఏవీఎన్?రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా హర్షవర్ధన్ రెడ్డి పోటీ చేస్తున్నారు. వీరితో పాటు సిట్టింగ్ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి పీఆర్టీయూటీ తరపున పోటీ చేస్తుండగా, పీఆర్టీయూ అభ్యర్థి చెన్నకేశవరెడ్డి, యూటీఎఫ్ అభ్యర్థి మాణిక్ రెడ్డి, ఎస్టీయూ అభ్యర్థి భుజంగరావు, టీపీటీఎఫ్ అభ్యర్థి వినయ బాబు, బీసీటీఏ అభ్యర్థి విజయ్ కుమార్, సంతోష్ కుమార్ తదితరులు బరిలో ఉన్నారు. అయితే, ప్రధానమైన పోటీ మాత్రం ఐదారుగురి మధ్యలోనే ఉండనుంది. ఎన్నికకు 137 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. మహబూబ్ నగర్ జిల్లాలో 15, నాగర్ కర్నూల్ 14, వనపర్తి 7, జోగులాంబ గద్వాల్, నారాయణ పేట్ 5, రంగారెడ్డి 31, వికారాబాద్ 18, మేడ్చల్ మల్కాజ్ గిరి 14, హైదరాబాద్ జిల్లాలో 22 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు.




# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో పాదయాత్రకు బ్రేక్

**14న తిరిగి ప్రారంభించేలా షెడ్యూల్**

**బ్రాహ్మణితో కలసి హైదరాబాద్‌కు పయనం**

**చిత్తూరు,మార్చి11 (ప్రజామంటలు):** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను టీడీపీ గౌరవిస్తూ నారాలోకేశ్ తన పాదయాత్రకు విరామం ప్రకటించారు. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో యువగళం పాదయాత్ర కొనసాగుతోంది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో కాటేవారిపల్లి బస కేంద్రం నుంచి టీడీపీ నేత నారా లోకేష్ వెళ్లిపోయారు. ఎన్నికల నియమావళిని గౌరవిస్తూ యువగళం పాదయాత్రకు తాత్కలికంగా బ్రేక్ ఇచ్చారు. ఈ నెల 14 నుంచి మళ్లీ యువగళం పాదయాత్రను లోకేష్ ప్రారంభిస్తారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం కాటేవారిపల్లి నుంచి పాదయాత్ర కొనసాగనుంది. నియోజకవర్గ ఓటర్లు మాత్రమే ఇక్కడ ఉండాలని స్థానికేతరులు ఇక్కడ ఉండకూడదని టీడీపీ నేతలకు మదనపల్లె ఆర్డీఓ నోటీసులిచ్చారు.శనివారం మధ్యాహ్నం స్థానిక తహశీల్దార్ కూడా పాదయాత్ర శిబిరం వద్దకు వచ్చి నోటీసులిచ్చారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలు జరుగుతున్న నియోజకవర్గాల్లో 48 గంటలు ముందే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుంది. ఎన్నికల సమయంలో ఓటర్లను పార్టీల నేతలు ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉందని, అందువల్ల స్థానికేతరులు ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో ఉండకూడదనే నిబంధన ఉంది. అందువల్ల ఎన్నికల నిబంధనలను గౌరవిస్తూ తన పాదయాత్రకు రెండు రోజుల ముందే లోకేష్ విరామం ప్రకటించారు. 12, 13 తేదీల్లో తాత్కాలికంగా యువగళం పాదయాత్రకు విరామి చ్చారు. పాదయాత్రలో లోకేష్‌ను ఆయన సతీమణి నారా బ్రాహ్మణి కలిశారు. పాదయాత్రకు బ్రేక్ ఇవ్వడంతో ఇద్దరు కలిసి బెంగుళూరు విమానాశ్రయం నుంచి హైదరాబాద్‌కు వెళ్తారని టీడీపీ నేతలు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే లోకేష్ కాటేవారిపల్లికు చేరుకుని.. అక్కడి నుంచే పాదయాత్రను పునఃప్రారంభిస్తారని టీడీపీ నేతలు పేర్కొన్నారు.



## బండి నోటిని ఫినాయిల్‌తో కడగాలి

**ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్ ఆగ్రహం**

**సూర్యాటపే,మార్చి11 (ప్రజామంటలు):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మండిపడ్డారు. మహిళల గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులోకి పెట్టుకోని మాట్లాడాలని బండి సంజయ్‌ను కిషోర్ హెచ్చరించారు. తెలంగాణ మహిళా సమాజాన్ని కించపరిస్తే మహిళలు బండి సంజయ్ బట్టలూడదీసి కొడతారని హెచ్చరించారు. మహిళలను కించపరిచే బండి సంజయ్ నోరును ఫినాయిల్‌తో కడగాలన్నారు. మహిళలను గౌరవించలేని అధ్యక్షుడున్న దౌర్భాగ్యపు పరిస్థితి బీజేపీకి ఏర్పడిం దన్నారు. ఈడీ ఏం చేసేది బీజేపీ నేతలకు ముందే ఎలా తెలుస్తుంది? అని ప్రశ్నించారు. బీజేపీ చేతిలో దర్యాప్తు సంస్థలు కీలు బొమ్మలనడానికి బీజేపీ నేతల ముందస్తు వ్యాఖ్యలే నిదర్శనం అని పేర్కొన్నారు. బీజేపీ చేస్తున్న అన్యాయాలను ఎదురిస్తే కేసులు పెడతారా? ఎన్ని కేసులు పెట్టినా ఉద్యమ నేపథ్యం నుండి వచ్చిన తాము భయపడం. బీజేపీతో ఏదైనా తేల్చుకోవడానికి బీఆర్ఎస్ సిద్ధంగా ఉంది అని ఎమ్మెల్యే గాదరి కిషోర్ స్పష్టం చేశారు.

## కవితమ్మా ధైర్యంగా ఉండండి

**మంత్రి ప్రశాంత్ రెడ్డి ట్వీట్**

**హైదరాబాద్,మార్చి11 (ప్రజామంటలు):** పిచ్చి కుక్కల్ని వేటాడే క్రమంలో వాటి కాట్లు మన చేతిపై పడ్డయి. అంత మాత్రాన వేట



ఆపుతామా?.. కవితమ్మా ధైర్యంగా ఉండండి' అని ఎమ్మెల్సీ కవితకు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా సంఘీభావం తెలిపారు. 'కేసీఆర్ కుటుంబ సభ్యులమైన మేమందరం, ముఖ్యంగా నిజామాబాద్ జిల్లా ప్రజలందరం మీ ధర్మపోరాటంలో మీతోపాటు ఉన్నాం భవిష్యత్‌లోనూ ఉంటాం. ధర్మం మీ వైపు ఉంది. అంతిమ విజయం మీదే.. మనదే'అని ట్వీట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఉదయం 11 గంటలకు ఈడీ విచారణకు హాజరయ్యారు. ఆమెకు సంఘీభావంగా ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ నేతలు, భారత జాగృతి సంస్థ కార్యకర్తలు ఢిల్లీకి చేరుకున్నారు

## కెసిఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేశారు: ఓవైసీ

**హైదరాబాద్, మార్చి11 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్ ఫ్యామిలీని మోడీ సర్కార్ టార్గెట్ చేసిందని ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆరోపించారు. దేశంలోని ముస్లింలను ఆర్థికంగా వెలివేయాలని బీజేపీ ఎంపీలు పిలుపునిచ్చినట్లు ఓవైసీ తన ట్వీట్ లో ఆరోపించారు. ముస్లింలను ఎదురుకునేందుకు ప్రజలు తమ ఇళ్లలో ఆయుధాలు పెట్టుకోవాలని పిలుపునిచ్చినట్లు ఓవైసీ ఆరోపించారు. వీరిపై ఎలాంటి చర్యలు తీసుకొని మోడీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పాటుపడుతున్న కేసీఆర్ కుటుంబాన్ని టాగంట్ చేయడంలో మాత్రం బీజీగా ఉందని ఆయన ట్వీట్ చేశారు.

## గుండెపోటుతో కాంగ్రెస్ నేత ధృవనారాయణ మృతి

**బెంగుళూరు,మార్చి11 (ప్రజామంటలు):** కర్నాటకు చెందిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ ధృవనారాయణ కన్నుమూశారు. గుండెనొప్పి రావడంతో శనివారం ఉదయం 6.40 నిమిషాలకు ఆయన్ను ఆస్పత్రికి తరలించారు. అయితే ధృవనారాయణ ప్రాణాలు విడిచినట్లు డీఆర్ఎంఎస్ హాస్పిటల్ డాక్టర్ మంజునాథ్ తెలిపారు. ఛాతిలో నొప్పి రాగానే ఆయన డ్రైవర్‌కు ఫోన్ చేశాడు. కారులో తరలిస్తున్న సమయంలోనే ధృవనారాయణ రక్తం కక్కుకున్నట్లు తెలుస్తోంది. తీవ్ర స్థాయిలో బ్లీడింగ్ జరిగింది. గతంలో ఆయన రెండుసార్లు లోక్‌సభ ఎంపీగా చేశారు. కర్నాటకలోని చామరాజనగర్ నియోజకవర్గం నుంచి ఆయన ప్రాతినిధ్యం వహించారు. బెంగుళూరులోని అగ్రికల్చర్ వర్సిటీ నుంచి ఆయన మాస్టర్స్ డిగ్రీ పొందారు. 1983లో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. అగ్రికల్చర్ కాలేజీలో స్టూడెంట్ లీడర్‌గా చేశారు. కర్నాటక యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా కూడా చేశారు.

## బండి వ్యాఖ్యలపై గవర్నర్ స్పందించాల్సిందే: ఎర్రబెల్లి

**హన్మకొండ,మార్చి11 (ప్రజామంటలు):** బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఎమ్మెల్సే కవితపై చేసిన వ్యాఖ్యలపై గవర్నర్ తమిళిసై స్పందించాలని



మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. హనుమకొండలో మీడియాతో మాట్లాడిన మంత్రి ఎర్రబెల్లి..బీజేపీ విధానాలపై జాతీయ స్థాయిలో పోరాడుతామన్నారు. మహిళా రిజర్వేషన్ల కోసం కవిత ఉద్యమించడాన్ని బీజేపీ జీర్ణించుకోలేక ఈడీతో దాడులు చేస్తోందని మండిపడ్డారు. కవితను జైల్లో పెడతారని బండి సంజయ్ ముందే ఎలా చెప్పగలిగారు..అంటే బీజేపీ ఉద్దేశపూర్వకంగానే ఈడీ దాడులు చేస్తోందనే విషయం తేటతెల్లమౌతోందని ఎర్రబెల్లి వెల్లడించారు. బండి సంజయ్ పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎర్రబెల్లి హెచ్చరించారు. ఈడీ కేసులను ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఎర్రబెల్లి స్పష్టం చేశారు.

## రన్నింగ్ ట్రైన్ ఎక్కుతూ కిందపడ్డ వ్యక్తి

**మంచిర్యాల,మార్చి11 (ప్రజామంటలు):** కదులుతున్న రైలు ఎక్కేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తి జారిపపడి ప్లాట్ ఫామ్, ట్రైన్ మధ్యలో ఇరుక్కుపోయాడు. ఈ ఘటన మంచిర్యాల జిల్లా రైల్వేస్టేషన్ లో చోటుచేసుకుంది. మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా గుగ్గూసకు చెందిన బొజ్జం కుమారస్వామి అనే వ్యక్తి బంధువుల ఇంట్లో శుభకార్యానికి వచ్చాడు. తిరిగి వెళ్ళే క్రమంలో శనివారం కదిలే రైలు ఎక్కుతుండగా జారిపడ్డాడు. గమనించిన ప్రయాణికులు వెంటనే చైన్ లాగి రైలును అపగా ఆవ్యక్తి తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. సమాచారం అందుకున్న రైల్వే ఎస్సై సుధాకర్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. వెంటనే క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## చాచా నెహ్రూ నగర్‌లో ఉచిత వైద్య శిబిరం

**సికింద్రాబాద్, మార్చి 11 ( ప్రజామంటలు) :** బన్సీలాల్ పేట డివిజన్ సీసీ నగర్ కమ్యూనిటీ హాల్ లో శనివారం రేయిన్బో హెూమ్, ఆశ్రిత సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. హెల్త్ క్యాంపును కార్పొరేటర్ కె.హేమలత ప్రారంభించారు. స్థానిక బస్తీలకు చెందిన 300 మంది క్యాంపును సందర్శించి వివిధ



వైద్య పరీక్షలు చేయించుకోగా, అవసరమైన వారికి వైద్యులు మందులను ఉచితంగా అందచేశారు. కార్యక్రమంలో రెయిన్ బో హెూమ్ నేషనల్ ప్రోగ్రాం మేనేజర్ శ్రీలత, డా.బనమాలి,క్రాంతికిరణ్,పార్వతి, ఆశ్రిత పర్వతాలు, శివకుమార్, సాజిద, సంధ్యారాణి, 8మంది వివిద విభాగాల వైద్యులు పాల్గొన్నారు.

## ఇందుర్తిలో సందడి చేసిన కమెడియన్ ఆర్ఎస్ నంద

**చిగురుమామిడి మార్చి 11 (ప్రజా మంటలు) :** మండలం లోని ఇందుర్తి గ్రామంలో కమెడియన్ ఆర్ఎస్ నంద (సదన్న) సందడి చేశారు. గ్రామాల్లోని హరిహర క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులు కిరణ్ శర్మ దేవుని ప్రసాదం





అందజేస్తారు అనంతరం గ్రామము లో తిరిగి గ్రామ లో ఉన్నా పాత కట్టడాలు ను చూశారు... సెల్ఫీలు కి ఫోటో లు కు యువకులు గ్రామ ప్రజలు భారీ గా తరలి వచ్చారు. దుంబాల కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు అనంతరం గ్రామ ఉపసర్పంచ్ తోట సతీష్, వార్డ్ సభ్యులు %ఎతీ%. శ్రీను. విష్ణు. కాంతాల శ్రీనివాసరెడ్డి. పులి శ్రీనివాస్. ఆకుల మొగిలి.%జ%. కిషన్. అంజయ్య.పెద్ద అందే స్వామీ.అందే చిన్న స్వామీ.%ణతీ% రాజేందర్.%దీ% .లడ్డు. అంబటి మోహన్. శ్రీను .మున్నా . తదితరులు పాల్గొన్నారు.

## సుభాషిణికి ఉస్మానియా వర్శిటీ డాక్టరేట్

**సికింద్రాబాద్, మార్చి 11 (ప్రజామంటలు) :** పద్మారావునగర్ కు చెందిన జి.సుభాషిణి ఉస్మానియా యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. లా ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ గాలి వినోద్ పర్యవేక్షణ లో లీగల్ ప్రొటెక్షన్ టు గర్ల్ చైల్డ్ ఇన్ ఇండియా టాపిక్ పై 2022 బ్యాచ్ పీహెచ్డీ సబ్మిషన్ లో చేసిన పరిశోధన కు గాను సుభాషిణికి డాక్టరేట్ లభించింది. 18 ఏండ్ల లోపు చిన్నారి బాలికలు నేడు దేశంలో అత్యాచారాలు, అవమానాలు, వివక్షతలకు ఏవిదంగా గురి అవుతున్నారో తెలుపుతూ, బాలికలపై కొనసాగుతున్న అరాచకాల నివారణ పై తన పరిశోధనలో వివరించినట్లు పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన ప్యాకల్టీ, విద్యావేత్తలకు ఆమె కృతజ్ఞతలు చెప్పారు.



## జనగామలో రైల్వే స్టేషన్ వద్ద కార్యకర్తలతో సందడి చేసిన పొన్నాల

**జనగామ మార్చి11 (ప్రజామంటలు) :** ఎఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల



లక్ష్మయ్య హాత్ సే హాత్ జోడో యాత్ర జనగామ నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన సందర్భంగా శనివారం తరిగొప్పల మండలంలో హాత్ సే హాత్ జోడో యాత్రలో పాల్గొని జనగామ రైల్వే స్టేషన్ వద్ద నాయకులు కార్యకర్తలతో కలసి టి తాగుతూ ముచ్చటించారు.నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



**అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారిని సి ఆర్ పి చేసి ఏ విధంగా ప్రాణాలు కాపాడవచ్చో శనివారం జనగామలోని స్థానిక బతుకమ్మ కుంటలో డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి విద్యార్థులకు వాకర్స్ కి ప్రత్యక్షంగా చూపించి అవగాహన కలిగించారు.**

# ధర్మపురి నరసింహుని రథోత్సవానికి భారీ ఏర్పాట్లు

**(రామ కిష్టయ్య సంగన భట్ల)**

ధర్మపురి మార్చ్ 11 (ప్రజా మంటలు) : సుప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన ధర్మపురి దేవస్థానంలో నిర్వహిస్తున్న లక్ష్మీనరసింహ, శ్రీవేంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన రథోత్సవం ఆది వారం నిర్వహించ నున్నందున అధిక మవుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా దేవస్థానం, మున్సిపల్, ఇతర సంబంధిత అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. కల్యాణ మహోత్సవ, తెప్పోత్సవ, డోలోత్సవాది కార్యక్రమాలు, ఉత్తర, దక్షిణ దిగ్యాత్రలు విజయవంతంగా పూర్తి చేసుకుని, వేద సదస్యం, భోగమంటపం, సంగీత సభలను ముగించుకున్న శ్రీనృసింహుడు, సకలాభరణ శోభితయై వెలుగొందుచున్న లక్ష్మీదేవితో కూడి, తమ ఏకాంత మందిరాన నిద్రించుచున్న సమయాన, గుర్తు తెలియని వ్యక్తులెవరో దొంగ చాటున ప్రవేశించి మహాలక్ష్మి నగలన్నీ దోచుకుని వెళతారు. తెల్లవారి నిద్రలేచి జరిగిన విషయాన్ని లక్ష్మీదేవి ద్వారా గ్రహించిన నారసింహుడు, కైలాస గిరీశుడైన అభయం కరుడు శంకరుడు, కలియుగ దైవమైన వేంకటేశ్వ రుడు తోడురాగా, రథారూఢులై బయలుదేరి దొంగలను కనుగొని, వారిని బంధించి దిగ్విజయంగా తిరిగి రావడం పురి క్షేత్ర రథోత్సవ ప్రత్యేకత. అనాదిగా ఆచరిస్తున్న సంప్రదాయాచరణలో భాగంగా దేవస్థాన ప్రాంగణాన గల, దివంగత ధర్మపురి దానకర్ణులు దివంగతులైన కోరిడె సదాశివు రాంబాయమ్మ దంపతులు ప్రత్యేకించి తయారు చేయించి దేవస్థానానికి బహూకరించిన లక్ష్మీనర సింహ, శ్రీరామలింగేశ్వర, రాష్ట్ర మాజీ మంత్రి కర్నె వెంకట కేశవుల హయంలో దేవస్థానం తయారు చేయించిన వేంకటేశ్వర స్వాముల రథాలను సర్వాంగ సుందరంగా



తీర్చిదిద్దారు.

**మొక్కులు తీర్చుకున్న భక్తులు...**

**దైవ దర్శనాలకు వేచి ఉన్న భక్తజనం**

ధర్మపరి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా శని వారం నిర్వహించిన శ్రీవేంకటేశ్వర ఉత్తర, దక్షిణ దిగ్యాత్రల సందర్భంగా వంశపారంపర్య ఆచార ఆచరణ నేపథ్యంలో రాష్ట్రం నలు మూలల నుండే కాక, మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాల నుండి ఏతెంచిన భక్తజన దేవస్థానంలో మొక్కులు తీర్చుకున్నారు. పిల్లా పాపలతో గోదావరి నదికి మూదా ముల్లీ వెత్తిన పెట్టుకు వచ్చిన భక్తులు, మంగళ స్నానాలను ఆచరించి, గోదావరి మాతను ఆర్పించి, దానధర్మా దులను ఆచరించి, వివిధ ఆలయాలలో దైవ దర్శనాలు చేసుకున్నారు. ప్రధానంగా కలియుగ దైవమైన శ్రీవేంకటేశ్వర



మందిరంలో చిరకాల వాంఛలు ఈడేర్చాలని ప్రార్థిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ముడుపులు చెల్లించుకున్నారు.

**సంప్రదాయ రీతిలో వేద సదస్యం**

దేవస్థానంలోని శేషప్ప కళావేదికపై రాత్రి సాంప్రదాయ రీతిలో వేద సదస్యం నిర్వహించారు. యోగానంద, ఉగ్ర నరసింహ, వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలలో భాగంగా కల్యాణం, విహారం, ఉత్తర, దక్షిణ దిగ్యాత్ర అనంతరం శేషప్ప కళా వేదికపై ఏటా వేద పండితులచే వేద సదస్సును నిర్వహించడం ఆనవాయితీ. రుక్, యజుర్, సామ, ఆధర్వణ వేదాలచే దైవారాధన చేయడానికి నిర్ణయించిన క్రమంలో క్షేత్ర వేద పండితులు, అర్చకులే కాక, లబ్ధప్రతిష్ఠులైన స్థానిక వేదవిదులు అపురూపంగా, అరుదుగా ఒకే వేదికపై ఆసన్నులై, వేద సదస్సు నిర్వహించారు. అధ్యాత్మిక ప్రసంగాలు చేశారు.

## పెట్టి కేసు ద్వారా నేర ప్రవృత్తిని తగ్గించవచ్చు.

- **సాక్షాదారాలతో శిక్షలు పడేలా పకడ్బందీ చర్యలు.**
- **జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**

**జగిత్యాల మార్చి 11 (ప్రజా మంటలు) :** జిల్లా పరిధిలో చిన్న చిన్న నేరాలకు పాల్పడుతున్న వారి ప్రవర్తనలో మార్పు తీసుకుని రావడానికి, వారిని కట్టడి చేయడానికి, భవిష్యత్తులో పెద్ద నేరాలు చేయకుండా నివారించడానికి, పెట్టి కేసులు నమోదుచేయడం జరుగుతుందని ఎస్పి తెలిపారు. చిన్న నేరాల చేసినప్పుడే కేసు నమోదు చేసి, కౌన్సిలింగ్ నిర్వహించి వారిని సక్రమ మార్గంలో నడపడానికి అవకాశం ఉందని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు సిబ్బందికి సూచించారు. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి, చిన్నపాటి నేరాలు చేసే అవకాశం



ఉన్నందున వారందరిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం, గ్రామాలలో పట్టణాలలో చిన్న చిన్న పెట్టి మ్యాటర్స్, తిట్టుకోవడం, చేతులతో కొట్టుకోవడం, పబ్లిక్ ప్రదేశాలలో న్యూసెన్స్ చేయడం మరియు ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై వారి యొక్క నడవడికలో మార్పు తేవడానికి కౌన్సిలింగ్ నిర్వహించడం ద్వారా నేరాలు తగ్గుముఖం పట్టడం జరుగుతుందని తెలిపారు.జిల్లా పరిధిలో గత ఫిబ్రవరి నెలలో 349 ఈ పెట్టి కేసులు నమోదు చేయడం జరిగింది. కౌన్సిలింగ్ నిర్వహించి కోర్టులో హాజరు పరచడం జరుగుతుంది. ఈ విదంగా గత ఫిబ్రవరి నెలలో 312 మందిపై నమోదైన పెట్టి కేసుల్లో వారికి కోర్ట్ ద్వార జరిమానాలు విధించడం జరిగిందని పేర్కొన్నారు.

## బుగ్గారం జిపిలో కోటిరూపాయలపై నిధుల దుర్వినియోగం

- **మంత్రి కొప్పుల ఈశ్వర్ కు "బహిరంగ లేఖ"**
- **బుగ్గారం సర్పంచ్, ఆమె భర్త లను సస్పెండ్ చేయాలని డిమాండ్**
- **చర్యలు శూన్యం కావడంతో నేడు గ్రామస్తుల ముందు బహిరంగ లేఖ విడుదల**
- **బుగ్గారం విడిసి విజ్ఞాపన**

**బుగ్గారం / జగిత్యాల మార్చ్ 11 (ప్రజా మంటలు) :** ధర్మపురినియోజకవర్గంలోని బుగ్గారం సర్పంచ్ మూల సుమలత, ఆమె భర్త మూల శ్రీనివాస్ గౌడ్ ల అవినీతి - అక్రమాలు, అరాచకాలపై, జిపి నిధుల దుర్వినియోగం పై గ్రామ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ కు బహిరంగ లేఖ విడుదల చేశారు. గత డిసెంబర్ 27ననే మంత్రి కొప్పుల ఈశ్వర్ కు సామాజిక కార్యకర్త, హక్కుల - ఆర్టీఐ ఆక్టివిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ ఉద్యమ కారుడు, విడిసి కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి రిజిష్టర్ పోస్ట్ ద్వారా ఒక లేఖను పంపినట్లు తెలిపారు. బుగ్గారం సర్పంచ్, ఆమె భర్త తో పాటు ఇతర అధికార పార్టీ నాయకులు కొందరు చేస్తున్న అక్రమాలు, అవినీతి, అరాచకాలు, దోపిడీ, పంచాయతీ సెటిల్ మెంట్లు, అధికారుల పేర్లతో, సంక్షేమ పథకాల పేరుతో లంచాలు, ఇతరత్రా అక్రమాలపై ఈ బహిరంగ లేఖలో ప్రస్తావించారు. మాజీ ఉప సర్పంచ్ చుక్క శ్రీనివాస్ ను, ఇతర నాయకులను, ప్రజాప్రతినిధులను, అధికారులను మచ్చిక చేసుకొని బుగ్గారం గ్రామపంచాయతీ లో రెండు కోట్లకు పైగా నిధులు డ్రా చేసి, కోటికి పైగా నిధుల దుర్వినియోగంకు పాల్పడ్డారని ఆలేఖలో ఆరోపించారు. వీటన్నింటికి స్థానిక జడ్పిటిసి బాదినేని రాజేందర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్లను, అధికార బిఆర్ ఎస్ పార్టీ పేరును వాడుకుంటూ ప్రజల్లో చెడ్డపేరు తెస్తున్నారని మంత్రికి ఆ లేఖలో సూచించారు. బాహాటంగా మా మంత్రి ఈశ్వర్ సార్, మా అన్న రాజేందరన్న ఉన్నన్ని రోజులు మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని చెప్పుకుంటున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారని లేఖలో ప్రస్తావించారు. వీరంతా కలిసికట్టుగా వారి పదవులను, వారికున్న అధికారాన్ని, పార్టీ బలాన్ని, అక్కడక్కడ మంత్రి పేరును కూడా ఉపయోగించుకొని, ""ఈ నిధుల దుర్వినియోగమే కాకుండా"" పంచాయతీల పేరుతో, అధికారుల లంచాల పేరుతో, ప్రయాణ ఖర్చుల పేరుతో, ఇతర పలు రకాలుగా ప్రజలను దోచుకుంటున్నారని ప్రజా ఆరోపణలు ఉన్నాయని, అభివృద్ధి పనులపై ఎలాంటి శ్రద్ధ చూపకుండా, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా, మంత్రి కొప్పుల ఈశ్వర్ మంజూరు చేసిన పనులను, మంత్రి ఆదేశించిన పనులను కూడా సకాలంలో చేయకుండా అభివృద్ధికి, ప్రజలకు తీరని నష్టం చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. ఇకనైనా మంత్రి కొప్పుల ఈశ్వర్ మూడో కన్ను తెరువాలని కోరారు. తక్షణమే స్పందించి ఇలాంటి పరిస్థితులు మరెక్కడా కూడా పునరావృతం కాకుండా ఉండేందుకు వెంటనే బుగ్గారం సర్పంచ్ మూల సుమలత, ఎస్ఎంసి చైర్మన్ అయిన ఆమె భర్త మూల శ్రీనివాస్ గౌడ్ లను, వారి వెనుక ఉండి ఇదంతా నడిపిస్తున్న వారినీ పదవుల నుండి, బిఆర్ ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసి పూర్తిగా తొలగించాలని ఆ బహిరంగ లేఖలో డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వ్యక్తిగతంగా ప్రజల్లో ఎంతో మంచి పేరు ఉన్న ""మంత్రి కొప్పుల ఈశ్వర్"" కు, బిఆర్ఎస్ పార్టీకి చెడ్డ పేరు రావడమే కాకుండా తీరని నష్టం కూడా జరిగే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు నక్క చంద్రమౌళి, ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్, కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి, వైస్ చైర్మన్ విలాసాగరపు నందయ్య, మాజీ ఎంపిటిసి నగునూరి చిన్న రామగౌడ్, మాజీ ఉప సర్పంచ్ నగునూరి పెద్ద రామగౌడ్, నాయకులు కప్పల మల్లేష్, గొడిషెల చిన్న నారాయణ గౌడ్, మదాసు నర్సయ్య, కళ్లెం నగేష్ తదితరులు పాల్గొన్నారు.



**బండి సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు:భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితపై తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత, అభ్యంతరకర వ్యాఖ్యలకు నిరసనగా పట్టణ తహసిల్ చౌరస్తా లో నిరసన వ్యక్తం చేసి, బండి సంజయ్ దిష్టి బొమ్మను దహనం జగిత్యాల పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దహనం చేశారు.**



## పోలీస్ బాసులకు ప్రశంసా పత్రాలు.

**నిర్మల్ మార్చి 11 (ప్రజా మంటలు) :** సంఘ విద్రోహుల సమాచార సేకరణలో మరియు సిసిటీఎన్ఎస్, టిఎస్ కాప్స్, అప్లికేషన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన అధికారులు మరియు సిబ్బందికి డి.జి.పి ద్వారా కమాండేషన్ సర్టిఫికెట్లను జిల్లా




ఎస్పీ. ప్రవీణ్ కుమార్ అందజేశారు. నిర్మల్ డిఎస్పీ జీవన్ రెడ్డి, ఆర్ఐ రమేష్, సిఐ అజయ్ బాబు, ఐటి కోర్ ఆర్ఎస్ఐ రవి కుమార్, కడెం ఎస్ఐ రాజు,ఎస్ఐ రమణ రెడ్డి, పిసిలు రామకృష్ణ, రాజేశ్వర్, రాజా గౌడ్, లక్ష్మీనారాయణ, ఉషన్న, భీం రావ్, వెంకటేష్, సత్యం, తిరుపతి, హెచ్ జి' ఎస్ భుమ్మన, తిరుపతి, గోపాల్ లకు కమాండేషన్ (ప్రశంసా) సర్టిఫికెట్, బైక్ లను అందజేశారు.

## పెట్రోల్ బంక్ విజేతలు

**జగిత్యాల మార్చి 11 (ప్రజా మంటలు) :** జియో బిపి పెట్రోల్ బంక్ నందు అక్టోబర్ 05 నుండి 25 డిసెంబర్ వరకు ఆకర్షణీయ స్కీమ్ లో 10 ఎస్ యు వి




కార్లు, 50 బైక్ లు, 100 స్మార్ట్ మొబైల్ గెలుచుకునే కార్యక్రమంలో బైక్ లు గెలుచుకున్న విజేతలు శ్రీనివాస్ - జగిత్యాల, రమణయ్య - సిరిసిల్ల, గోపాల్ - పెర్కిట్, జియో అరవింద్ - వరంగల్ లకు సన్మానం చేస్తూ బైక్ లను అందజేశారు. సంస్థ ద్వారా విజేతలకు అభినందనలు తెలియజేశారు.

## రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి...

**సహకార సంఘాల ద్వారానే రైతుల అభివృద్ధి.**

**చిగురుమామిడి మార్చి 11 ( ప్రజా మంటలు) :** రుణాలు తీసుకున్న రైతులు వాటిని సద్వినియం చేసుకొనిఆర్థికంగా ఆర్థిక అభివృద్ధి సాధించాలని సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యవర్గ సమావేశంలో ఆదాయ



వ్యయలను చర్చించి ఆమోదం తెలుపుతూ సంఘం అభివృద్ధి కొరకు పలు నిర్ణయాలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన రైతులకు 50లక్షల రుణాలను సంస్థ ద్వారా అందిస్తు సంఘం ద్వారా రుణాలు పొందిన వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనికోరారు. .రైతులు ఎవరైనా గాని రుణాలను పొందాలనుకునేవారు సహకార సంఘంలో సంప్రదించి రుణాలను పొందాలని చైర్మన్ జంగా వెంకటరమణ రెడ్డి తెలిపారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ సహకారంతో చిగురుమామిడి సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని రైతులకు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి , తాళ్లపల్లి తిరుపతి,చిట్టుమల్ల శ్రీనివాస్,పోతారవేణి శ్రీనివాస్, బండిలక్ష్మి, పేరాల లక్ష్మి, అందే స్వామి,భాస్కర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,ముద్ర కోళ్ల రాజయ్య, సంఘ సీఈవో కాటం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సికింద్రాబాద్, మార్చి11 ( ప్రజామంటలు):** హైదరాబాద్,రాంనగర్ లోని ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీబాయి విశ్వవిద్యాలయ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



ఈసందర్భంగా స్థానికులకు ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. బీపీ, బాడీ పారామీటర్స్ చెక్ చేశారు. మెడిటేషన్ తో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. బ్రహ్మకుమారీ శ్రీలత సిస్టర్స్, అరుణ్, వెంకన్న, న్యూట్రిషనిస్ట్ లు అశ్విన్ కుమార్, హర్షిత పాల్గొన్నారు.

## బదిలీలో వెళ్తున్న జనగామ జిల్లా రైల్వే స్టేషన్ మాస్టర్ శ్రీహరికి వీడ్కోలు

**జనగామ మార్చి 11 (ప్రజామంటలు):** బదిలీలో వెళ్తున్న జనగామ జిల్లా రైల్వే స్టేషన్ మాస్టర్ శ్రీహరికి వీడ్కోలు సమావేశం శనివారం నిర్వహించారు. రైల్వే స్టేషన్ మాస్టర్ శ్రీహరి జనగామ జిల్లాలో బాధ్యతలు స్టేషన్ లో పలు అభివృద్ధి



డిస్ప్లే లైటింగ్ కృషి చేశారని, నిరంతరం ప్రతి ప్రయాణికులతో మార్యాదపూర్వకంగా ఉండేవారని వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ అధ్యక్షులు జోగు భాస్కర్, ఇటుకల శంకర్, రాజు, సాయిరాం, మధు, పాల్గొన్నారు.

## యువతి వివాహానికి భక్త మార్కండేయ స్వచ్ఛంద సంస్థ విరాళం

**జగిత్యాల మార్చి 11 (ప్రజా మంటలు) :** శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమతి వారి ఆధ్వర్యములో సేవా కార్యక్రమములో ఒక భాగముగా ఆడపిల్లల పెండ్లి విషయములో నిరుపేద తల్లిదండ్రులకు అండగా నిలిచి వివాహ కార్యక్రమములో కొంత ఆర్థిక సహాయమును అందించుటకై ఈ స్వచ్ఛంద సేవాసంస్థను నెలకొల్పినాము. ఇట్టి సేవా కార్యక్రమంలో భాగంగా




శని వారం.రోజున నిరుపేద కుటుంబానికి చెందిన కీ.శే.కట్టే కోల గంగాధర్ ఏకైక పుత్రిక కృష్ణవేణి వివాహము చేస్తున్నందున శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ద్వారా పదివేల రూపాయలు పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు ఆకు బత్తిని శ్రీనివాస్. కోశాధికారి మానపూరి శ్రీనివాస్. ఆడేపు. రమేష్ చిలుక శ్రీనివాస్. పులి శ్రీధర్ చేతులమీదుగా ఆర్థిక సహాయం ఆనదించారు. గీతా సిల్క్ హౌజ్ అధినేత స్వర్గీయ కస్తూరి జగదీశ్వర్ జ్ఞాపకార్ధము వారి కుమారుడు కస్తూరి శశిధర్ పెండ్లిపట్టుచీరను అందించడం జరిగింది. కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు. చిలుకమారి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు. సంగీత శ్రీనివాసు. వేముల శంకర్.జోగ మల్లేశం, మాచర్ల శంకర్. అలుస దయాకర్. తదితరులు .పాల్గొన్నారు.

## రెండో రోజు సాగిన ఎన్.పీ.డీ.ఆర్.ఆర్ సెషన్

**మర్రి శశిధర్ రెడ్డి హాజరు**

**సికింద్రాబాద్, మార్చి 11 (ప్రజామంటలు) :** న్యూఢిల్లీలోని విజ్ఞాన భవన్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా ప్రారంభమైన రెండు రోజుల నేషనల్ ప్లాట్ఫామ్ ఫర్ డిజాస్టర్ రిస్క్ రెడక్షన్( ఎన్.పీ.డీ.ఆర్.ఆర్ ) 3వ విడత



సమావేశం రెండో రోజు శనివారం కొనసాగింది. తెలంగాణ రాష్ట్రం నుంచి మాజీ ఎన్.డీ.ఎమ్.ఏ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి హాజరయ్యారు. క్లైమెట్ చేంజింగ్%ు%స్థానికంగా పటిష్టంగా తీసుకోవాల్సిన చర్యల ఏజెండాగా సాగిన ఈ సమావేశంలో మర్రి శశిధర్ రెడ్డి తోపాటు ఎన్.డీ.ఎమ్.ఏ సభ్యులు కమల్ కిషోర్, మాజీ సభ్యులు డాక్టర్ ముజఫర్ అహ్మద్ ఇన్సూరెన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఎన్.పీ.డీ.ఆర్.ఆర్ చైర్ పర్సన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అద్యక్షత వహించారు.

# ప్రజలు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞతలు

- **జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి**

**జగిత్యాల మార్చి 11 (ప్రజా మంటలు) :** నియోజకవర్గ పరిధిలో మార్పు కోసం అంటూ పిసిసి అధ్యక్షుడు చేసిన పాద యాత్రను విజయవంతం చేసిన జగిత్యాల రాజలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు మహిళా అధ్యక్షురాలు కృతజ్ఞతలు తెలిపారు. ఎం.ఎల్.సి. టి.జీవన్ రెడ్డి ఇంట్లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఈ సమావేశం నందు జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు యం. రేవంత్ రేడ్డి పాదయాత్ర జగిత్యాలలో చాలా విజయవంతం గా పూర్తి కావడం ఈ సభలో చాల మంది మేదావులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు బడగుబలిహీన వర్గాలు, మైనార్టీ మహిళలు, మహిళ సంఘాలు, అన్ని కులాల సంఘాలు వ్యాపార వర్గాలు వివిధ మండల గ్రామాల నుండి వచ్చిన పెద్దఎత్తున ప్రజలు పాల్గొని నిరాజనం పట్టారని, దీనికి సహకరించిన అధికారులు, పోలీస్, మరియు ప్రెస్ మిత్రులు మరియు అందరికి కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.



**ఫ్లెక్సీలో తొలగించడంలో ఎందుకంత ఉత్సాహం -మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం**

మాజీ మున్సిపల్ చైర్మెన్ గిరినాగభూషణం మాట్లాడుతూ, వివిధ గ్రామాల మరియు జగిత్యాల పట్టణ కాంగ్రెస్ కట్టిన ఫ్లెక్సిలను తొలగించడం బాదకరం. మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు చెపట్టిన రోజు నుండి అమలు చెస్తె ఇంక బాగుండేదని, ఇప్పటికైన మీ బాద్యతను గుర్తెరిగి మా కార్యకర్తలు అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లోక్సిలను తొలగించిన మీరు, రానున్న రోజులలో ఏపార్టీల ఫ్లెక్సిలయినా, కార్యక్రమం అనంతరం వెనువెంటనే తొలగించి నీ నిబద్ధతను నిరూపించుకోవాలి అని డిమాండ్ మున్సిపల్ కమీషనర్ ను డిమాండ్ చేశారు. అలా జరగని పక్షాన ఎమ్మెల్యే ఇంటి ముందట మరియు మున్సిపాలిటి అఫిస్ ముందట పెద్దయేత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను సమీకరించి ధర్నా చేయవలసివస్తుందని హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కె.దుర్గయ్య, కాంగ్రెస్ నాయకులు గాజుల రాజేందర్,అల్లాల రమేశ్ రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గుండ మధు, లెశెట్టి విజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరసన, దిష్టిబొమ్మ దహనం

**ఎల్కతుర్తి మార్చి 11 (ప్రజా మంటలు) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఎంపీ బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ తక్షణమే క్షమాపణ చెప్పాలని మండల పార్టీ అధ్యక్షులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లే మహేందర్ సర్పంచ్ కుడి తాడి అనిత రాజు బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ మండల కార్యదర్శి జెడ్సన్ జాగృతి మండల అధ్యక్షులు విక్రమ్ గౌడ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్ వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ యూత్ నాయకులు సుర సాంబరాజు అంబాల రాజకుమార్ సోషల్ మీడియా కన్వీనర్ గుండేటి సతీష్ వంచనగిరి స్వామి శ్రవణ్ వినయ్ అనిల్ ఊట్కూరి కార్తీక్ పవన్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటది

- **జడ్పీటీసీ గీకురు రవీందర్.**

**చిగురుమామిడి మార్చి 11 ( ప్రజా మంటలు):** చిగురుమామిడి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ రామోజీ రజిత- కృష్ణమాచారి, మరియు డైరెక్టర్ కొత్త కైలాసము లకు పుష్ప గుచ్చమిచ్చి, శాలువతో ఘనంగా సన్మానించారు. టిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సన్మాన సభకు స్థానిక జెడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి అధిష్టానం గుర్తింపు నిస్తుందన్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గంలో మండలానికి చెందిన ఇద్దరు కూడా పార్టీ కోసం పని చేసిన వారేనని, వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం పట్ల శాసనసభ్యులు వొడితెల సతీష్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కాలంలో కార్యకర్తలందరూ సమిష్టిగా పనిచేయాలని, కాంగ్రెస్ బిజెపి పార్టీ నాయకులు చేసే పస లేని విమర్శలను పట్టించుకోవద్దన్నారు. చిగురుమామిడి మండలంలోనే 2014లో ఒక పసల్ కు 40 నుంచి 50 వేల క్వింటాళ్లు వరి పండిస్తే, మొన్న ఖరీఫ్ సీజన్లో 2.50 లక్షల క్వింటాళ్ల ధాన్యం పండిందన్నారు. రైతాంగ అభివృద్ధికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పన్యాల శ్యామసుందర్ రెడ్డి, సింగిల్ విండోచైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు రామోజీ కృష్ణమాచారి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బెజ్జంకి అంజయ్య, సుందరగిరి దేవస్థానం చైర్మన్ తాళ్లపల్లి సంపత్, సింగిల్ విండో డైరెక్టర్ తాళ్ల పెల్లి తిరుపతి దేవస్థానం డైరెక్టర్ రామోజీ రాజకుమార్, దిలీప్ కుమార్, విష్ణుమాచారి, మండల మహిళా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అరుణ, దేశిని రాజయ్య, జక్కుల బాబు, చీకుట్ల సదయ్య, పెసరి శ్రీనివాస్, దాసరి సాంబయ్య, బోయిని సది, పింగిళి రాజిరెడ్డి దొబ్బల బాబు, తుంగ సది, పిల్లి తిరుపతి, కత్తుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.







# మోడిగారు మీరు ఆ పదవికి అనర్హులు

- **జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత లేఖ**

**జగిత్యాల మార్చి 11 (ప్రజా మంటలు) :** ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ, ప్రతిపక్షనేతలను మాత్రమే లక్ష్యంగా అవమానలపాలు చేస్తున్న మీరు, ప్రధాని పదవికి ఉండాల్సిన హుందాతనంతో ఉండలేకపోతున్నారని, మీరు ఆపదవికి అర్హులు కారని, అక్రమ, విద్వేష పూరిత రాజకీయ విధానానికి నిరసనగా, తెలంగాణ బతుకమ్మ కల్వకుంట్ల కవిత పై ఈడి రూపంగా అన్యాయ పూరిత చర్యలకు నిరసనగా జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ జడ్పీటిసిలు, ఎంపిటిసిల తో కలిసి మోడీకి లేఖ రాశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ, మహిళల రిజర్వేషన్ బిల్లుపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క అధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన ధర్నా విజయవంతం అయిందని, టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీలా మారిన తరువాత బీజేపీలో భయం మొదలైందని, అందుకే రాజ్యాంగ సంస్థలను వాడుకుంటు కక్షసాధింపు చర్యలకు బిజెపి పార్టీ పాల్పడడం సరికాదని అన్నారు.ఇంకా, అదానీ అవినీతిని, మోదీ ఫెయిల్యూర్స్ ను డైవర్ట్ చేసేందుకే దేశంలోని ఉత్తమ విద్యాశాఖ మంత్రిని జైలుకు పంపారని, అలాగే ఒక మహిళా ప్రజా ప్రతినిధి కవితక్క పై బండి సంజయ్ చేసిన అసభ్యకర అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నం.%ఎ%దేశంలో రాబోతున్నది కెసిఆర్ ప్రభుత్వమే. మహిళల పై బారాస ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్దే నిదర్శనమనీ, బీజేపీని ప్రజలు వవదించడం ఖాయమని ఆమె పేర్కొన్నారు.







# మహిళా ద్వేషి బండి సంజయ్‌ని వెంటనే అరెస్ట్ చేయాలి

**- జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్.**

**జగిత్యాల మార్చి 11 (ప్రజా మంటలు) :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తు, ఆయనను వెంటనే అరెస్ట్ చేయాలని జెడ్పీ చైర్మన్ దావా వసంత డిమాండ్ చేశారు. జగిత్యాల జెడ్పీ చైర్మన్ దావ





వసంత సురేష్ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, మహిళ అనే గౌరవం లేకుండా నువ్వు మాట్లాడిన తీరు యావత్తు మహిళ లోకాన్ని అవమానించేలా ఉంది. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలోనే మరో మహిళపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మహిళలపై ఆయనకి బిజెపి పార్టీకి ఉన్న గౌరవం మర్యాద ఎంటో తెలియజేస్తున్నదని అన్నారు. కవితక్కను అవమానించిన బండి సంజయ్ ని అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎస్పీ కి ఫిర్యాదు చేయడం జరిగిందని, మహిళల హక్కుల కోసం పోరాడుతున్న కవితక్క పై బిజెపి కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తున్నదని ఆమె అన్నారు.

# మండుటెండల్లో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**జేఎస్ఆర్ అన్న చలివేంద్రం ప్రారంభించిన బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ**

**భీమదేవరపల్లి మార్చి 11 (ప్రజామంటలు) :** హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలంలో కొత్తకొండ, ముల్కనూర్, భీమదేవరపల్లి గ్రామాలలో బీజేపీ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జేఎస్ఆర్ అన్న చలివెంద్రాలను బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, సూర్యపేట జిల్లా ఇంఛార్జి చాడ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.





ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మాట్లాడుతూ, వేసవి కాలం దృష్ట్యా చలివెంద్రాలను ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయం అనిఅన్నారు. ప్రజలు ఈ చలివెంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు, చలి వెంద్రాలను అడ్డుకోవాలని చూస్తే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పృథ్వి రాజ్ గౌడ్, దొంగల కొమురయ్య, మాచర్ల కుమారస్వామి, ఉసకోయిల ప్రకాష్, చిరంజీవి, ఎంపీటీసీ గోపి శర్మ, కవిత, మాట్ల మొగిలి, మిస మహేష్, మాధవి, వంశీ, కుమార్, సంపత్, అరుణ్, కోటి, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రభుత్వం దుష్ప్రచారం

**టీడీపీ నేత ధూళిపాళ్ల నరేంద్ర విమర్శలు**

**గుంటూరు,మార్చి 11 (ప్రజా మంటలు) :** స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వంపై టీడీపీ నేత ధూళిపాళ్ల నరేంద్ర విమర్శలు గుప్పించారు. దీనిపై కీలక డాక్యుమెంట్లు విడుదల చేసినట్లు ధూళిపాళ్ల నరేంద్ర చెప్పారు. సీమెన్స్, డిజైన్ టెక్ సంస్థలతో 5 రాష్ట్రాలు చేసుకున్న ఒప్పంద పత్రాలను విడుదల చేసినట్లు ధూళపాళ్ల నరేంద్ర స్పష్టం చేశారు. గతంలో గుజరాత్ సర్కార్‌తో సీమెన్స్, డిజైన్ టెక్ చేసుకున్న ఒప్పందం పత్రాల వివరాలను విడుదల చేశానని ధూళిపాళ్ల నరేంద్ర చెప్పారు.మరోవైపు శుక్రవారం రోజు స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. నలుగురు కీలక నిందితులను కస్టడీకి ఇవ్వాలంటూ మనీలాండరింగ్ ప్రత్యేక న్యాయస్థానంలో ఈడీ పిటిషన్ దాఖలు చేసింది. ఈ నెల మొదటి వారంలోనే నలుగురిని ఈడీ అరెస్ట్ చేసింది. మార్చి 4న నిందితులకు కోర్టు రిమాండ్ విధించింది. ప్రస్తుతం వైజాగ్ జైల్లో నిందితులు ఉన్నారని, నిందితుల కస్టడీ పిటిషన్‌పై సుదీర్ఘంగా వాదనలు సాగాయి. నిందితుల తరపున వాదించేందుకు ఢిల్లీ, కలకత్తా, ముంబై నుంచి న్యాయవాదులు వచ్చారు. విచారణ సోమవారానికి వాయిదా వేసినట్లు న్యాయస్థానం తెలిపింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ఎండీ ఆర్జా శ్రీకాంత్ రెండోవ రోజు విచారణకు హాజరయ్యారు. సాయంత్రం 6 గంటలకు విచారణ పూర్తికావడంతో శ్రీకాంత్ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కేసులో ఈడీ రంగంలోకి దిగింది. ఈ కేసులో కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయని ఈడీ పేర్కొంది. ఈ కేసులో మొత్తం నలుగురిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్న ఈడీ అధికారులు తెలిపారు. సీమెన్స్ సంస్థ మాజీ ఎండీ సౌమ్యాద్రిశేఖర్ బోస్ అరెస్ట్‌తోపాటు డిజైన్ టెక్ ఎండీ వికాస్ వినాయక్, పీవీఎస్‌పీఐడీ స్కిల్ సీఈవో ముకుల్‌చంద్ అగర్వాల్, సారా చా÷-టర్గ÷ర్డ్ అసోసియేట్స్‌కు చెందిన సురేష్ గోయల్‌ను అరెస్ట్ చేసినట్లు ఈడీ అధికారులు చెప్పారు. నిందితులను విశాఖ ఈడీ కోర్టులో హాజరుపర్చినట్లు అధికారులు వెల్లడించారు.







# అమెరికాలో ఆర్ఆర్ఆర్ మూవీ టీమ్ సందడి



### నాటు నాటు పాటకు ప్రచారం కల్పించేందుకు కృషి

ఆస్కార్ వేడుకకు సమయం ఆసన్నమైంది. ఈ నెల 12న లాస్ ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్ వేదికగా జరగనున్న వేడుకలో ఈసారి తెలుగు చిత్రం 'ఆర్ఆర్ఆర్' టీమ్ సందడి చేయనుంది. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో 'ఆర్ఆర్ఆర్'లోని నాటునాటు పాట నామినేషన్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. దీంతో 'ఆర్ఆర్ఆర్' హంగామా మామూలుగా లేదు. సినిమా టీమ్‌లో కీలకమైన వారంతా అమెరికాలో సందడి చేస్తున్నారు. ఆస్కార్ వేదికపై కీరవాణి సంగీత సారథ్యంలో ఆ పాటను సింగర్స్ కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ లైవ్ పెర్ఫార్మెన్స్ చేయనున్నారు. ఈ నేపథ్యంలో అమెరికాలో ఉన్న 'ఆర్ఆర్ఆర్' టీమ్‌కు నటి ప్రియాంక చోప్రా ప్రత్యేకంగా పార్టీ ఇచ్చారు. సౌత్ ఏషియన్ ఎక్సలెన్స్ పేరుతో జరిగిన ఈ వేడుకల్లో ఉపాసన పాల్గొన్నారు. తన భర్త రామ్‌చరణ్, ప్రియాంకలతో ఫొటోలు దిగి ఇన్‌స్టా వేదికగా పోస్ట్ చేశారు. 'లాస్ ఏంజెల్స్ ఫ్యామిలీ.. ఎల్లప్పుడూ మాకోసం ఉన్నందుకు థ్యాంక్యూ ప్రియాంక' అని పేర్కొన్నారు. ఈ పార్టీలో ఎన్టీఆర్ స్టైలిష్ లుక్‌లో మెరిశారు. ఆయనతో ఫొటోలు దిగేందుకు ప్రీతిజింటా, జాక్వెలిన్ ఫెర్నాండేజ్ తదితరులు ఆసక్తి కనబరిచారు. ప్రస్తుతం ఆ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు, 'నాటు నాటు' సింగర్ రాహుల్ సిప్లిగంజ్ సైతం ఈ పార్టీలో పాల్గొని ప్రియాంక చోప్రా, తారక్‌లతో ఫొటో దిగి సోషల్ మీడియాలో షేర్ చేసి 'చాలా ఆనందంగా ఉంది. ప్రియాంక చోప్రాజీ అంటూ పోస్ట్ చేశాడు. అమెరికాలో ఆర్ఆర్ఆర్ మూవీ టీమ్ సందడి మామూలుగా లేదు. అటు రామ్ చరణ్ ఇటు జూనియర్ ఎన్టీఆర్ నాటు నాటు పాటకు ప్రచారం కల్పించేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నారు. టీవీ షోల్లో పాల్గొంటూ నాటు నాటు పాటను ఆర్ఆర్ఆర్ సినిమాను ప్రమోట్ చేస్తున్నారు. ఈ సందర్భంగా చెర్రీ తారక్ వేస్తున్న ఔట్ ఫిట్ ఫ్యాషన్ ప్రియులను ఎంతో ఆకట్టుకుంటోంది. సౌత్ ఏషియా ఎక్సెన్స్ ఈవెంట్ లో పాల్గొన్న జూనియర్ ఎన్టీఆర్.. తన స్టైల్ తో అందరినీ ఆకట్టుకున్నాడు. బ్లూ కలర్ టక్స్ ఔట్ ఫిట్ లో హ్యాండ్సమ్ గా కనిపించాడు. దక్షిణాసియా నుండి ఆస్కార్ అవార్డులకు నామినేట్ అయిన నామినీలకు హాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పారామౌంట్ పిక్చర్స్ తో కలిసి బాలీవుడ్ బ్యూటీ ప్రియాంక చోప్రా గ్రాండ్ పార్టీ అరేంజ్ చేసింది. లాస్ ఏంజెల్స్ లో నిర్వహించిన ఈ గ్రాండ్ పార్టీకి ఆస్కార్ కు నామినేట్ ఆర్ఆర్ఆర్ టీమ్ తో పాటు ఇతర నామినీలు కూడా పాల్గొన్నారు. సౌత్ ఏషియా ఎక్సెన్స్ పేరులో నిర్వహించిన ఈ పార్టీకి నామినీలతో పాటు పలువురు బాలీవుడ్ సెలబ్రిటీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా యంగ్ టైగర్ వెరీ స్టైలిష్ లుక్ లో కనిపించాడు. బ్లూ కలర్ టక్స్ ధరించి అటెన్షన్ గ్రాస్ప్ చేశాడు.






# బివిఎస్ రవి కథకు చిరంజీవి ఓకే

### త్వరలోనే ఆయన దర్శకత్వంలో సినిమాకు రెడీ

చిరంజీవి ప్రస్తుతం భోళా శంకర్ సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. గత చిత్రాల అనుభవం నేపథ్యంలో తదుపరి సినిమాను చిరంజీవి ఇంకా మొదలు పెట్టలేదు. వెంకీ కుడుముల దర్శకత్వంలో ఒక సినిమా ఉంటుందనే ప్రచారం జరిగింది. కానీ ఆ సినిమా క్యాన్సల్ అయ్యిందనే వార్తలు వస్తున్నాయి. యువ దర్శకులతో సినిమాలు చేయాలనే ఉద్దేశ్యంతో చిరంజీవి ఉన్నారు. తాజాగా బివిఎస్ రవి చెప్పిన కథకు చిరంజీవి ఓకే చెప్పారనే వార్తలు వస్తున్నాయి. పలు సూపర్ హిట్ సినిమాలకు రచయితగా వ్యవహరించిన రవి దర్శకుడిగా చేసి చేతులు కాల్చుకున్నాడు. దాంతో మళ్లీ దర్శకుడిగా ప్రయత్నించలేదు. కానీ బాలకృష్ణ అన్స్టాపబుల్ షో బాధ్యతలు నిర్వహించి సూపర్ హిట్ అయిన విషయం తెల్సిందే. అన్స్టాపబుల్ రవి అంటూ పేరు దక్కించుకున్న ఈయన త్వరలో దర్శకుడిగా మరో ప్రయత్నం చేసే అవకాశం ఉందని ఆ మధ్య ప్రచారం జరిగింది. ఇంతలో చిరంజీవి కి ఈయన చెప్పిన కథ నచ్చడంతో ఆ కథకు రవి నే దర్శకత్వం వహించే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలు వస్తున్నాయి. చిరంజీవి పెద్ద కూతురు నిర్మాతగా వ్యవహరించబోతున్న ఈ సినిమా దర్శకుడి విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. పలువురు దర్శకులను పరిశీలిస్తున్న మెగా కాంపౌండ్ త్వరలో రవినే దర్శకుడిగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. మెగా ఫ్యాన్స్ మాత్రం చిరంజీవి తదుపరి సినిమా బివిఎస్ రవి దర్శకత్వంలో ఉండొద్దని కోరుకుంటున్నారు. మెహర్ రమేష్ విషయంలో కూడా తీవ్ర వ్యతిరేకత ఉన్న సమయంలో చిరంజీవి ధైర్యం చేసి భోళా శంకర్ సినిమా ను చేసే అవకాశం ఇవ్వడం జరిగింది. కనుక బివిఎస్ రవి కి కూడా మెగా కాంపౌండ్ ఛాన్స్ ఇస్తుందేమో అని ప్రచారం జరుగుతోంది. త్వరలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# పడిలేచే కెరటంలా సమంత

హీరోయిన్ గా వెనకపడ్డ ప్రతిసారి తనకు తానే బలాన్ని చేకూర్చుకుని మళ్లీ ఫోకస్ లోకి వస్తుంది సౌత్ స్టార్ హీరోయిన్ సమంత. ఏమాయ చేసావె సినిమా నుంచి రీసెంట్ గా వచ్చిన యశోద వరకు సమంత ఒక ప్రాజెక్ట్ ఓకే చేసింది అంటే తను దానికి నూటికి నూరు పాళ్లు న్యాయం చేస్తుంది. స్టార్ హీరోయిన్ గా ఉన్నప్పుడే వరుస ఫ్లాపులు ఆమెని రిస్క్ లో పడేసినా మళ్లీ పుంజుకుంది. ఇక నాగ చైతన్యతో పెళ్లి డైవర్స్ ఇవన్నీ మళ్లీ ఆమెని వెనక్కి నెట్టేశాయి. దాని నుంచి ఎలాగోలా బయట పడింది సమంత. ఆఫ్టర్ డైవర్స్ తన మార్క్ సినిమాలతో అలరిస్తూ వచ్చింది. అంతా బాగానే ఉంది అనుకునే టైం లో ఆమెని మయోసైటిస్ వ్యాధి మళ్లీ వెనుక పడేలా చేసింది. తనకు వచ్చిన వ్యాధి గురించి చెప్పి అభిమానుల హృదయాలను బరువెక్కేలా చేసిన సమంత ఎలాగోలా దాని నుంచి కూడా బయట పడింది. ఈ ఏడాది కాలంలో తను ఫేస్ చేసిన అనుభవాలు ఎన్నో ఉన్నాయి. ఇక ఇప్పుడు అంతా సెట్ అయ్యింది. ఈమధ్యనే విజయ్ దేవరకొండ ఖుషి షూటింగ్ కి కూడా సమంత వచ్చేసింది. సమంత ఎప్పటికప్పుడు తనని తాను కొత్తగా ఆవిష్కరించు కుంటూ వస్తుంది. అయినా సరే సమంత ఎక్కడైనా కనిపిస్తే ఆమెను డైవర్స్ గురించి.. తనకు వచ్చిన మయోసైటిస్ వ్యాధి గురించి ఇబ్బంది పెడుతున్నారు. అంతేకాదు ఆమె గురించి వార్తలు రాస్తూ ఇదివరకు ఉన్న గ్లో అండ్ ఫెయిర్ నెస్ సమంతలో కనిపించట్లేదు అంటూ వార్తలు రాస్తున్నారు. ఇవన్నీ సమంత దృష్టికి చేరి మీడియా ముందు రావాలంటేనే ఆమె ఆసక్తి చూపించట్లేదట. మీడియా తనపై చూపిస్తున్న ఈ సింపతీ తట్టుకోలేకపోతుందట సమంత. తన లైఫ్ లో జరిగిన విషయాల పట్ల మీడియా చూపిస్తున్న అత్యుత్సాహం ఆమెని ఇబ్బంది పెడుతుందని తెలుస్తుంది. అందుకే తెలుగు సినిమాలను తగ్గించేసి



పూర్తిగా బాలీవుడ్ లో సెటిల్ అవ్వాలని సమంత నిర్ణయించుకుందట. ప్రస్తుతం కమిటైన తెలుగు సినిమాలు పూర్తి చేసి హిందీలోనే సినిమాలు వెబ్ సీరీస్ లను చేయాలని ఫిక్స్ అయ్యిందట. సమంత అలాంటి నిర్ణయం తీసుకుంటే మాత్రం తెలుగు ఫ్యాన్స్ కి నిరాశ తప్పదు.

# నేనూ..క్యాస్టింగ్ కౌచ్ బాధితురాలినే :విద్యాబాలన్

బాలీవుడ్ నటి విద్యాబాలన్ ఓ టాప్ డైరెక్టర్ పై సంచలన వ్యాఖ్యలు చేసింది. తను క్యాస్టింగ్ కౌచ్ బాధితురాలినే అని చెప్పింది. ఓ డైరెక్టర్ తనతో సన్నిహితంగా ఉండి.. కాఫీకి రమ్మాన్నాడని, తర్వాత తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని తెలిపింది. రూమ్ కి పిలిచి తనపై అత్యాచారానికి యత్నించాడని, తెలివిగా వ్యవహరించి ఆ డైరెక్టర్ బారి నుంచి తప్పించుకున్నానని వివరించింది. ఇండస్ట్రీలోకి వెళ్తానంటే.. చాలామంది అక్కడ పరిస్థితులు బాగుండవని కథలు కథలుగా చెప్పారు. నా తల్లిదండ్రులు కూడా ఆ మాటలు నమ్మి నన్ను సినీ ఇండస్ట్రీకి వెళ్తానంటే ఒప్పుకోలేదు. వాటికి మొదట భయపడ్డా. అదృష్టవశాత్తు క్యాస్టింగ్ కౌచ్ ఊబిలో చిక్కుకోలేదు. అయితే, ఆ డైరెక్టర్ తో జరిగిన సంఘటన ఇప్పటికీ మర్చిపోలేను. యాడ్ షూటింగ్ కోసం చెన్నై వెళ్లినప్పుడు ఓ డైరెక్టర్ వచ్చి నాతో సినిమా గురించి మాట్లాడాలి. కాఫీ షాప్ లో కలుద్దాం అని అన్నాడు. నిజం అని కాఫీకి వెళ్లా. అక్కడ కొంతసేపు మాట్లాడుకున్నాక, మిగతా విషయాలు రూమ్ కి వెళ్లి మాట్లాడుకుందాం అన్నాడు. ఒక్కదాన్నే ఉండటం వల్ల భయపడుతూ రూమ్ కి వెళ్లా. రూమ్ లోకి వెళ్లిన తర్వాత డోర్ క్లోజ్ చేయమన్నాడు. నేను తెలివిగా వ్యవహరించి గడియ పెట్టలేదు. అది గమనించిన డైరెక్టర్ కు ఏం చేయాలో అర్థంకాక అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అలా నన్ను నేను రక్షించుకున్నా'అని విద్యాబాలన్ చెప్పింది.



## బలగం బృందానికి చిరంజీవి అభినందన

### మంచి సినిమా తీసారని కితాబు

బలగం బృందాన్ని నటుడు చిరంజీవి అభినందించారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా చిత్రం ఉందని ఆయన అన్నారు. 'భోళా శంకర్' చిత్రం షూటింగ్‌లో ఉన్న ఆయన 'బలగం' చిత్ర దర్శకనిర్మాతలు దిల్ రాజు, వేణు, నటుడు ప్రియదర్శిలను సన్మానించారు. కమెడీయన్‌గా కెరీర్ ప్రారంభించిన వేణు 'బలగం' చిత్రంతో దర్శకుడిగా మారారు. ప్రియదర్శి, కావ్య కల్యాణ్‌రామ్ నటీనటులుగా దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 3న ప్రేక్షకుల ముందుకొచ్చి సూపర్‌హిట్‌గా నిలిచింది.



శనివారం 'బలగం' చిత్రం చిరంజీవిని కలిశారు. 'తెలంగాణ సంస్కతిని ప్రతిబింబించేలా చిత్రం ఉందని, నిజాయతీగా చేసిన ప్రయత్నమిదని చిరంజీవి టీమ్‌ని అభినందించారు. 'దిల్ రాజు లాంటి కమర్షియల్ ప్రొడ్యూసర్ ఉన్నప్పటికీ ఆ హంగులు అద్దకుండా నిజాయతీగా కథను చెప్పి వేణు తానెంటో నిరూపించుకున్నాడు. తాను చిన్నప్పటి నుంచి చూసిన ప్రతి విషయాన్ని సినిమాలో చూపించాడు. వేణు పలు వేదికలపై చెప్పిన ఒగ్గు కథలు చూసి అతని మీద గౌరవం పెరిగింది. నిజంగా ఇంతమంచి సినిమా తీసి షాక్ ఇచ్చావయ్యా వేణు.. ఇలా షాక్ ఇస్తే ఎలా?' అని సరదాగా సంభాషించారు చిరంజీవి. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. దీనికి దర్శకుడు వేణు ట్వీట్ చేశారు. ఇంతకుమించి ఇంకేం కావాలి. 20 ఏళ్ల సినీ జీవితంలో మరచిపోలేని రోజును చిరంజీవిగారు ఇచ్చారు. ఈ క్షణాల్ని జీవితాంతం మరచిపోలేను. థ్యాంక్యూ సో మచ్ సర్. ఇది నా బలగం విజయం. ఎప్పటికీ రుణపడి ఉంటా అని అన్నారు.

## మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ మీటర్

కిరణ్ అబ్బవరం హీరోగా రమేష్ కాదూరి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'మీటర్'. మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం టీజర్‌ను ఇటీవల విడుదల చేశారు. ఇందులో పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నాడు కిరణ్. అతనికి జంటగా అతుల్య రవి నటిస్తోంది. తన ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. బ్లూ డ్రెస్‌లో గ్లామరస్‌గా కనిపిస్తోందామె. ఐదేళ్ల క్రితం తమిళ చిత్రంతో హీరోయిన్‌గా పరిచయమైన అతుల్య.. అక్కడ పదికి పైగా సినిమాల్లో నటించింది. తెలుగులో తనకిదే ఫస్ట్ సినిమా. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు నిర్మిస్తున్నారు. సాయి కార్తీక్ సంగీతం అందిస్తున్నాడు. ఏప్రిల్ 7న సినిమా విడుదల కానుంది.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com